విద్యార్థినులకు కళాశాల ప్రవేశ నిరాకరణ —3-వ పేజీ

బందిత నాజీనాయకుల చిత్తక్షోభ —4-వ పేజీ

316297

ఆంధ్రపత్రిక.

అమెరికన్ టోరీ ప్రముఖుల చిరాకు —3-వ పేజీ

వేవెల్ కార్యవర్గసభ్యుల మెమొరాండం —1-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. Vol 32. FRIDAY, 3rd August, 1945. No. 105. వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

గవర్నర్లసభ ప్రారంభం: కొత్తపరిష్కారపద్ధతిపై చర్చ?

రాష్ట్రమంత్రివర్గాలే వైస్రాయి కౌన్సిల్ సభ్యుల పేర్లను పంపాలని ఒకసూచన

"ఏ ఒక రాష్ట్రం అడ్డుపడడానికి వీలుండకూడదు"

జపాను మీద విజృంభణము

విశేష మిత్రవిమాన బలం సిద్ధంగా నున్నది

సాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 1 దండయాత్రకు ఉపక్రమణికగా ఒకవెల రోజులనుండి జపానుమీద జరిగిన విమానదాడుల కంటె యీ ఆగస్టునెలలో మరింత భీకర దాడులు జరుగనున్నాయని రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు.

దాదాపు 1200 గాలికోట విమానాలు ఏకకాలంలో యిక జపానుమీద దెబ్బతీయనని జనరలు వైల్సు యీవాళ ప్రకటించాడు. బ్రహ్మాండమైన బాంబుర్లుగల యీ కొప్పదశము రమారమి 8000 టన్నుల బాంబులను వర్షించునట.

అడ్మిరల్ హాల్సే యొక్క తృతీయ నౌకాదళం జపాను సముద్రాలలో 23 రోజులనుండి వ్యవహరిస్తూ యింకా అక్కడే సంచరిస్తున్నది. జపాను సామ్రాజ్యంలోని ఒకటేనైనా శత్రు విమాన దాడుల భీతిలేకుండా సురక్షితముగా లేదు. ప్రతికూల వాతావరణంవల్ల జపాను మీద యీ మిత్ర నౌకాదళం ముట్టడి చేయటానికి యిప్పుడు వీలుగా లేనప్పటికీ మిత్ర అధికారులు కరపత్రాల మూలాన హెచ్చరించిన మేరకు జపానులో 12 నగరాల పౌరులు విమానదాడులను భయంతో ఎదురు చూస్తున్నారు. జపాను సైనికాధికారులు దేశరక్షణగా లొంగేవరకు విమానదాడులు మరింత ఉగ్రరూపంతో జరుపబడునని లెఫ్ట్ జనరల్ వైల్సు చెప్పాడు. ఆగస్టులో బ్రహ్మాండమైన విమానదాడులు నౌకాబలాలను ముట్టడులును జరిగే సూచనలు ఉంటేగా వైనాలోకి దండయాత్ర చేయటానికి యుద్ధం చేస్తున్నవని వైనారంగమునుండి వార్త అందుచున్నది. వైనా ఆగ్నేయ రాష్ట్రమగు క్వాంటాంలో ఇండోచైనా సరిహద్దువద్దగల టంగ్‌హింగు మాన్కే అనే రెండు పట్టణాల సమీప స్థానమునుండి ఇండోచైనాలోకి ప్రవేశించుటకు వైనాదళాలు యత్నించుచున్నవట.

జపాన్ నగరాలపై దాడి

గ్వామ్, ఆగస్టు 2 ఈవారం ఉదయం నాలుగు జపాన్ నగరాలమీద 800 గాలికోట విమానాలు దాడిసలిపి 6000 టన్నుల ప్రేలుడు బాంబులు చిచ్చుబాంబులు పడవేసెనని. ఫుచీచీ, టోయామా, నగోకామియో, పెట్రోలియం కేంద్రమగు కావాస్కి అనే నగరాలపై యీ దాడులు జరిగినవి. రాయిటరు.

కొత్త ఎన్నికలు, కాంగ్రెసుపై ఆంక్షల రద్దు, డిటెన్యూల విడుదలపై వైస్రాయి సమాలోచన?

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 1: వైస్రాయి లార్డ్ వేవెలు అధ్యక్షతకింద ఇక్కడ వివిధరాష్ట్రాల గవర్నర్ల సమావేశం ఈ ఉదయం ప్రారంభమైంది. ఈ ఉదయం ఒకసారి, అపరాహ్ణం మరొకసారి వీరు సమాలోచనలు జరిపారు. భారత రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారమూ, సిమ్లా సమావేశ వివరణా ఈ సమాలోచనలో ప్రధానాంశాలై వుండగలవు. కాంగ్రెసును, ముస్లింలీగును కూడదీసి రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించడానికి సిమ్లా సమావేశంద్వారా వేవెలు ప్రయత్నించాడు.

సిమ్లాసమావేశానికి భారతదేశంలోని పదకొండురాష్ట్రాల ప్రధానులు, మాజీప్రధానులు హాజరైనారు. రాష్ట్రీయశాసనసభలలో మెజారిటీపార్టీల నాయకులైన కారణంచేతనే ఈ పదకొండుమంది ప్రధానులనూ సిమ్లాకు ఆహ్వానించడం జరిగింది.

ప్రముఖ రాజకీయపక్షాలు ఏకాభిప్రాయానికి రాగలిగినపక్షంలో మాత్రమే తన ప్రతిపాదనలను అమలుజరపడానికి వీలవుతుందని లార్డు వేవెల్ ముందుగానే ఒకషరతు పెట్టాడు. ఈషరతు కారణంగానే సిమ్లా సమావేశం విఫలమైంది. ప్రధాన రాజకీయపక్షాలు సిమ్లాసమావేశ సందర్భంలో ఏకాభిప్రాయానికి రాలేకపోయినవి. ఇప్పటిలో ఇట్టి ఏకాభిప్రాయం లభ్యమయే సూచన కూడా లేదేమో.

ఏదో ఒక రాజకీయపక్షాన్ని తోసిరాజనడంవల్ల భారతసమస్య పరిష్కారం కాజాలదనికూడా ఇక్కడ కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఇలా చేసినట్లయితే కొత్తసమస్యలు ఉత్పన్నం కావచ్చు.

వేవెల్‌పథకంలోని మూలసూత్రాలను మాత్రం సిమ్లా సమావేశానికి హాజరయిన వివిధపక్షాల ప్రతినిధులూ అంగీకరించారు. కాని, కొత్త కార్యవర్గంలో తమపక్షం తరఫున పనిచేయవలసిన సభ్యుల పేర్లజాబితాను వైస్రాయికి అందజేయడానికి ముస్లింలీగు నిరాకరించిన కారణంచేతనే, సిమ్లా సమావేశం విఫలమైంది.

ఇటు కాంగ్రెసును, అటు ముస్లింలీగును తోసిపుచ్చి రాజని, కొత్త కార్యవర్గసభ్యుల పేర్లజాబితాలు అందజేసే బాధ్యతను రాష్ట్రీయ మంత్రివర్గాలపై పెట్టకూడదా అని ఇక్కడ కొంతమంది సూచిస్తున్నారు. ఈ పద్ధతి అనుసరించాలంటే, సాధ్యమైనంత త్వరగా శాసనసభల ఎన్నికలు జరపడం అవసరం; ఈ శీతాకాలం లోపుగానే ఎన్నికలు జరపవలసి వస్తుంది. ఈవిధంగా ఎన్నికలు జరిపినట్లయితే, వేవెల్ ప్రతిపాదనలను గురించి, ముఖ్యంగా హిందూ-ముస్లిం సమాన ప్రాతినిధ్యాన్ని గురించి పార్టీల అభిప్రాయసేకరణలో తెలుసుకోడానికి వీలవుతుంది. (2-వ పేజీలో)

మహాత్ముడు నిరశనవ్రత మారంభించునా?

డెయిలీమెయిలు కలకత్తా విలేఖరి వ్రాతలు

లండన్, ఆగస్టు 1 గాంధిమహాత్ముడు మరల నిరశనవ్రతము ప్రారంభించవచ్చునని డెయిలీమెయిలు కలకత్తా విలేఖరి పంపిన వార్తను, సంతోషము కలిగించు వార్తగను, సదరు పత్రిక నేటి ఉదయము మొదటిపుటలో ప్రకటించెను. "సిమ్లాసభ భగ్నమైనందుకు మహాత్ముడు చాల నిరుత్సాహము చెందియున్నాడు. సభ జయప్రదమైన యెడల లంచగొండితనమును, దొంగ వ్యాపారమును, ఆహార కొరతను, బట్టల కొరతను తొలగింప వీలగునని ఆయన ఆశలు పెట్టుకొనియుండెను. సభ భగ్నమగుటవల్ల ఆయన ఆశలన్నియు నిరాశలైనవి ఆత్మశుద్ధికై ఆయన ప్రారంభింపనున్న ఈ నిరశనవ్రతము బహుశః కొద్దికాలము మాత్రమే జరుగును" అని పత్రికా విలేఖరి చెప్పుచున్నాడు.

ఈ వార్త లండనునందలి భారతీయులకు మితిలేని సంతాపము కలిగించినది. ఈవార్త నిజమైనదేనాయని కనుగొనుటకు వారు తీవ్ర ప్రయత్నములు గావించుచున్నారు. లండనులో గాంధిమహాత్ముని దాపవాసదీక్ష విషయమై సంగతులు తెలియుండదగినవారెవ్వరు ఈ వార్తను యింతవరకు ధృవపరుపలేరు. (యు. ప్రె)

భారత నాయకులతో రాయబారములు

వేవెలుకు యెక్కువ స్వాతంత్ర్యము

లండను, జూలై 29 "ముఖ్యసిద్ధాంతముల విషయమున నూరిన బ్రిటిషు ప్రభుత్వమువారి ఆండిమూ విధానము పూర్వప్రభుత్వవిధానముగానే వుండును. ఐనప్పటికి భారత నాయకులతో రాయబారములు సాగించు పట్టున వేవెలు ప్రభువుకు యెక్కువ స్వాతంత్ర్యమొసంగబడవచ్చునని బ్రిటనులో సరసులను ఆంగ్లేయులును భారతీయులును తలచుచున్నారు' అని గ్లోబ్ పత్రిక రాజకీయ విలేఖరి వ్రాయుచున్నాడు.

త్వరలో భారతదేశమునందు జనరల్ ఎలెక్షన్లు జరిపెదరని యిప్పుడు ఊహింపబడుచున్నది. 93 వ సెక్షను అమలులో నున్న రాష్ట్రములలో తిరిగి అధికారము స్వీకరించుటకు భారతదేశములో అధిక సంఖ్యాకులు, పలుకుబడికలవారు అనుకూలముగా నున్నారని సామాన్యంగా అందరు విశ్వసించుచున్నారు. ముస్లిము లీగువారు తమ ప్రాబల్యమును హెచ్చించుకొనవచ్చును. కాని లీగువారు పంజాబు యూనియనిస్టులతోను సరిహద్దురాష్ట్రీయ వారితోను రాజీపడుటకు గుప్పుటయని భారత దేశ పరిస్థితుల విషయమై యెరిగినవారు భావించిన చాలమంది తలచుచున్నారు. క్లిష్టభారత సమస్యలను క్రొత్తగా నేర్పడిన సుహృద్భావ, సద్భావ వాతావరణములో పరిష్కరించుటకు లేబర్ పార్టీ విజయము తప్పక తోడ్పడునని తలపబడుచున్నది. (గ్లోబ్)

"ప్రజాప్రతినిధులకు స్థానమిచ్చి, కొత్తప్రభుత్వాన్ని ఏర్పరచండి"

వైస్రాయికి కార్యవర్గసభ్యుల సలహా

"దేశప్రజల బాధలను తొలగించే సామర్థ్యంగల ప్రభుత్వం కావాలి"

(ఆంధ్రపత్రిక విలేఖరి)

లాహోరు, ఆగస్టు 1: ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యం ఇచ్చి సాధ్యమైనంత త్వరలో కేంద్రప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటుచేయవలసిందని వైస్రాయి కార్యవర్గసభ్యులు లార్డ్ వేవెల్‌కు వ్యక్తిగతంగా సలహాలు అందజేసినట్లు ఇక్కడ ఒక పత్రికకు న్యూఢిల్లీ విలేఖరి ఒక వార్తనుపంపించాడు.

రాష్ట్రసభ్యులకు స్థానం ఇస్తేనేగాని, ఇండియాప్రభుత్వం ఎంత సమర్థవంతమైనదైనా అవసరమైనంత సమర్థవంతతో పనిచేయలేదనీ, పొందవలసినంత ప్రజాదరణను పొందలేదనీ నానావర్గాలకూ గురి అవుతున్న ప్రజల బాధలను తొలగింపజేయనీ ప్రస్తుత కార్యవర్గసభ్యులు అభిప్రాయపడుతున్నట్లు ఈ వార్తవల్ల తెలుస్తున్నది.

సిమ్లా సమావేశం ప్రారంభం కాకపూర్వం, ప్రతిష్టంభనా పరిష్కారానికి ఒక పద్ధతిని సూచిస్తూ కార్యవర్గసభ్యులు వైస్రాయి వేవెల్‌కు ఒక ప్రత్యేక విజ్ఞప్తిని అందజేశారు. ఆ విజ్ఞప్తిని ప్రకటింపవలసిందని కూడా కార్యవర్గసభ్యులు వైస్రాయిని ఇప్పుడు కోరుతున్నారు.

పంజాబు ప్రధానికి ఖాన్‌సాహేబ్ ఆక్షేపణ

ఖిజర్ హయత్ విచారం

లాహోరు, ఆగస్టు 2 పంజాబు పోలీసు అధికారులు ఖాన్ ఆర్జులో గఫర్ ఖాన్‌ను అరెస్టుచేసినందుకు సరిహద్దు రాష్ట్రీ ప్రధాని డాక్టర్ ఖాన్‌సాహెబ్ గారు పంజాబు ప్రధానికి ఆక్షేపణ తెలియజేశారని లాహోర్ పత్రిక "ప్రతాప్" ప్రకటిస్తున్నది.

పంజాబు ప్రధాని మలిక్ ఖిజర్ హయత్‌ఖాన్ గారు ఇందుకు తమ విచారాన్ని తెలుపుతు, ఇకమీద ఇట్లాంటి సంఘటనలు జరగకుండా అవసరమైన చర్య తీసుకుంటానని ఖాన్ సాహెబు గారికి హామీనం ఇచ్చినట్లూ కూడా ఆ పత్రిక వ్రాస్తున్నది.

సిమ్లాసభకు పూర్వం పంపిన "మెమొరాండం": అదినివేశ ప్రతిపత్తి ముందు ప్రకటించాలని సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

లాహోరు, ఆగస్టు 1: ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యం ఇచ్చి సాధ్యమైనంత త్వరలో కేంద్రప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటుచేయవలసిందని వైస్రాయి కార్యవర్గసభ్యులు లార్డ్ వేవెల్‌కు వ్యక్తిగతంగా సలహాలు అందజేసినట్లు ఇక్కడ ఒక పత్రికకు న్యూఢిల్లీ విలేఖరి ఒక వార్తనుపంపించాడు.

రాష్ట్రసభ్యులకు స్థానం ఇస్తేనేగాని, ఇండియాప్రభుత్వం ఎంత సమర్థవంతమైనదైనా అవసరమైనంత సమర్థవంతతో పనిచేయలేదనీ, పొందవలసినంత ప్రజాదరణను పొందలేదనీ నానావర్గాలకూ గురి అవుతున్న ప్రజల బాధలను తొలగింపజేయనీ ప్రస్తుత కార్యవర్గసభ్యులు అభిప్రాయపడుతున్నట్లు ఈ వార్తవల్ల తెలుస్తున్నది.

సిమ్లా సమావేశం ప్రారంభం కాకపూర్వం, ప్రతిష్టంభనా పరిష్కారానికి ఒక పద్ధతిని సూచిస్తూ కార్యవర్గసభ్యులు వైస్రాయి వేవెల్‌కు ఒక ప్రత్యేక విజ్ఞప్తిని అందజేశారు. ఆ విజ్ఞప్తిని ప్రకటింపవలసిందని కూడా కార్యవర్గసభ్యులు వైస్రాయిని ఇప్పుడు కోరుతున్నారు.

నాయకత్రయ సమావేశ సమాప్తి

జర్మనీ పరిపాలన, పోలెండు సరిహద్దు విషయాలలో సమాధానం

నిర్ణయాల ప్రకటన మాస్కో, వాషింగ్టన్, లండన్, పోట్స్‌డామ్‌లలో ఒకేసారి జరుగుతుంది

లండన్, ఆగస్టు 2 నాయకత్రయ సమావేశం గడచిన రాత్రి 12-30 కు సమాప్తమైంది. ఈ సమావేశం సరిగ్గా పక్షం రోజులు జరిగింది.

ఆఖరి సమావేశం 2 గంటలసేపు జరిగింది. జనరలిస్సిమో స్టాలిన్, అధ్యక్షుడు ట్రూమన్, ప్రధాని అట్లీ మున్నగు ప్రసంగాలు చేశారు.

చివరికి అధ్యక్షుడు ట్రూమన్ సమావేశాధ్యక్షుని హోదాలో 'ఇంకేమైనా ఉన్నదాని' అన్నాడు. స్టాలిన్, అట్లీ ఏమీలేదని తలలూపారు. ఆవిధంగా ట్రూమన్ సమావేశం ముగిసిందని ప్రకటించాడు.

నాయకత్రయం చేసిన నిర్ణయాల ప్రకటన మాస్కో, వాషింగ్టన్, లండన్, పోట్స్‌డామ్ నగరాలలో ఒకేసారి ప్రకటిస్తారనుకుంటి యీరోజుకూ, ప్రపంచంలో నాలా భాగాలకూ సంబంధించి జరిగిన నిర్ణయాలు ఈ ప్రకటనలో అధికారికత్యాన్నల్లకి రావాలాయి

నాయకత్రయ సమావేశానంతరం వెలువడ్డ ప్రకటన సాధ్యమైనంత త్వరలో సిద్ధంగా ఉన్నదనీ, ఈ ప్రకటన ఇక 24 గంటలలో ప్రచురితం కావచ్చునని లండన్, వాషింగ్టన్ నగరాలలో గోవిస్తున్నారనీ, బ్రవరిల్-పోట్సడామ్ యాల్టాపంచి అప్పటి నాయకత్రయం (స్టాలిన్, రూజ్‌వెల్టు, చర్చిల్) చేసిన ప్రకటనలో యూరప్ యుద్ధం విషయమై ఉన్న రీతిగానే ఈ ప్రకటనలో పసిఫిక్ యుద్ధం విషయమై ఉండవచ్చునని రాయిటర్ రాజకీయ విలేఖరి నిగ్గుతేల్చాడు.

కొత్తగావచ్చిన సమస్యలు

ఐతే, యాల్టాసమావేశానంతరం కొన్ని కొత్త సమస్యలు వచ్చాయనీ, అందువల్ల ఈ ప్రకటనలో వాటి విషయమై మిత్రరాజ్యాల విధానం కూడా సూచితం కావచ్చుననీ కూడా అతడు వ్రాశాడు.

కొత్తగా వచ్చిన సమస్యలు ఇవి జర్మనీని ఆక్రమించుకొని పెత్తనం నెలాయించడం, నష్టపరిహారాలు; భవిష్యత్ప్రపంచశాంతి వ్యవస్థాపన; యుగోస్లావియా; పోలెండు.

భారతప్రతిష్టంభనా పరిష్కారం

బ్రిటిష్ కార్మికప్రభుత్వ కర్తవ్యము

కాంగ్రెస్ ప్రముఖుల అభిప్రాయ పరిశీలన

(మా ప్రత్యేక విలేఖరి)

వాష్టన్, ఆగస్టు 1 సిమ్లా రాయబారాల నిష్ఫలతనంతరము లండన్‌లో కార్మికపక్షమువారు గొప్ప మెజారిటీతో అధికారములోనికి వచ్చుటచేత భారత రాజకీయసమస్య పరిష్కారమును నమ్రత్త ఆశలు గేత్తినవి. సమస్యాపరిష్కారమునకై అవలంబింపదగిన నూతన మార్గములనుగూర్చియు, నూతన ఎత్తులను గూర్చియు అనేక దృక్పథములనుండి నిష్పక్షపాతముగాజరుగుచున్నది కాంగ్రెసునందలి వివిధ వర్గములవారి అభిప్రాయములను సేకరించుకొంటిని. వానిని యిచ్చట పొందుపరుచుచున్నాను —

మహాత్మా గారు సమాధానరాహిత్యము గావించిరప్పటికీ, తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణప్రయత్నములను తిరిగి సాగించుటకు నూతన బ్రిటిషుప్రభుత్వము అవకాశమొసంగవచ్చును. మహమ్మదీయ లందరి ప్రతినిధిసంస్థయని మహాత్మా గారు గావించుచున్న వాదము త్రోసి రాజు చేయబడెనను భావమునకు అవకాశమొసంగకుండ ఒకటి లేక రెండుమార్గములలో వారిని పనిచేయవచ్చును ఉదాహరణగా బాబు శ్రీ రాజగోపాలాచారిగారివంటి వారు గావించిన సూచన నాధారముచేసికొని ముందుకు వెళ్లవచ్చును. కార్యనిర్వాహకసభ్యులను సాంఘిక మాత్రము నమసరించి నియోగింపక, వివిధరాష్ట్రముల ప్రజాప్రతినిధి ప్రభుత్వములు నిర్ధారించుచేయువారిని నియమింపవలెననిన్నీ, మహమ్మదీయుల ప్రతినిధులుగా నెవ్వరుండవలెనను విషయమున లీగువారు లేవదీసిన సమస్యను రాబోవు ఎన్నికలవరకు ఆపుజేయవచ్చుననిన్నీ, ఈ విషయమును నిర్ణయించుటకు త్వరలో ఎన్నికలు జరుగవలెననిన్నీ రాజగోపాలాచారి ప్రభృతులు సూచించిరి. నూతన బ్రిటిషు ప్రభుత్వముగారు ఈ పద్ధతి నవలంబింపవచ్చును. కేవలము గోటిమాటలతోను, పునరుద్ఘాటనలతోనుగాక సత్రమ రాజ్యాంగపద్ధతులతో లీగువారు తమ వాదమును నిలుపుదెట్టుకొనుటకుగాను ఈ సంవత్సరమే దేశమంతటి ఎన్నికలు జరుగవలెనని స్పష్టముగా నిర్ధరింపవచ్చును. తాత్కాలిక ప్రభుత్వములోనికి ముస్లిం మెజారిటీ రాష్ట్రీయులు ముస్లిమేతర ప్రతినిధులనే పంపవచ్చును. భారతదేశమునందలి యితర రాష్ట్రీయులకు 7 సభ్యత్వ స్థానములు, లీగువారికి 4 స్థానములు ఎచ్చును. ఇది తక్కువయనిగాని అన్యాయమనిగాని చెప్పవీలు లేదు సూ!

(2 వ పేజీ చూడుడు)

విజ్ఞప్తి వివరాలు

విజ్ఞప్తిలో వివరాలను గురించి స్థానిక పత్రికా ఢిల్లీ విలేఖరి ఇలా తెలియజెస్తున్నాడు ఇందులో రెండుభాగాలు వున్నవి ఒకటి, తాత్కాలిక ఏర్పాటుకు సంబంధించినది. రెండు శాశ్వత ఏర్పాటుకు సంబంధించినది. భారతి సమస్యా పరిష్కారం విషయంలో తాత్కాలిక ఏర్పాట్లకంటే శాశ్వత ఏర్పాట్లకై వైస్రాయి కార్యవర్గ సభ్యులు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

భారతదేశ నూతన రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఉపక్రమించడం పూర్వమే, అధికారి ప్రతిపత్తిని ఇస్తున్నట్లు బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి కార్యవర్గ సభ్యుల దృష్టిలో ఇది ప్రధానమైన విషయం

తాము సూచించిన తాత్కాలిక ఏర్పాటు అట్టి ప్రధానమైనది కాదని దేశవాసులను సంతృప్తిపరచలేదని కార్యవర్గ సభ్యులే అభిప్రాయపడ్డారు కాని, తాత్కాలిక పద్ధతిని అమలు జరపాలని వేవెల్ పట్టుదల చూపినట్లయితే, ముందుగా రెండు మరకులను వేవెల్ తొలగించవలసివుంటుందని కోరారు. ఒకటి కాంగ్రెసువర్గింగ

2 వ పేజీ చూడుడు

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.

వెల రు 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి.—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లి. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C D. T. Post Box 34, DELHI.

పేరు గాంచిన నవీన ముత్యములు

విలువనుబట్టి పేరొందిన చక్కని ఆభరణము

అనేకమంది యిందులో మిక్కిలి ప్రీతిగా వాడబడుచుండుటచేత అంతరంగెయీ సొగసైన ఆభరణమునకు యెక్కువ ప్రశంస వుండదోయి. మా స్టాకులో మీకు నచ్చే అందమైన ముత్యాల వరుసలు రకపు మీరు తప్పక వచ్చి మా ప్రదర్శనగదులను చూడవలెనని కోరుచున్నాము. పోస్టుద్వారా వచ్చు ఆర్డరులు వెంటనే గమనింపబడును

బాపాలాల్ అండ్ కో.,

పేరొందిన నగలవర్తకులు,

సుచరాసు.

ప్రకటన

ఖమ్మంమెట్టులో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ సి. హెచ్. లక్ష్మీనరసింహంగారిని శ్రీ పి. పాలంకయ్యగారిస్థానే మానేజరుగా 1-8-45 నుండి నియమించినాము.

* * *

సత్తెనపల్లిలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ కె. రామలింగారిని శ్రీ యం. రామలింగయ్యగారిస్థానే మానేజరుగా 1-8-1945 నుండి నియమించినాము

మేనేజరు

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ బ॥ దశమి
1945 సం॥ ఆగస్టు 3 శుక్రవారం
సూ॥ ద 12 20, రా॥ 10-50 వర్జ్యం
ప 3-18 మొ 4-43 కు
బ॥ ఏకాదశి ఆగస్టు 4 శనివారం
సూ॥ ద 10-15 మ్మ రా 9-14 వర్జ్యం
తె 5-53 మొ.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ బ॥ దశమి
శుక్రవారము

రాజకీయ ఖైదీలు

ప్రతి పదిలక్షలమంది భారతీయులకూ నలుగురు మాత్రమే జెయిలులో ఉన్నారంటూ 40 కోట్ల జనాభాగల భారత దేశములో నాలుగువేలమంది నిర్బంధితులు ఉండుట పెద్ద విషయం ఏమీకాదని భారత శాసనసభ బడ్జెటు సమావేశములో రాజకీయ ఖైదీల క్రమానుగత విడుదల విధానమును సమర్థించుచు భారత ప్రభుత్వ హోమ్ మెంబరు సర్ ఫ్రాన్సిస్ మూడీగారు ప్రకటించియున్నారు.

1945 మార్చిలో నేర విచారణలేక నిర్బంధమునందున్న వారి సంఖ్య 7,500 అనీ, అందు కలకత్తా గూండాలు, సింధు హుర్ నేరస్థులూ చేరి నాలుగువేలమంది అనీ, పోతే రాజకీయ కారణముల మీద నిర్బంధములో వుంచబడిన వారు షుమారు మూడువేలమంది అనీ మూడీగారు వివరములను తెలిపినారు. ఈ మూడువేలమంది లోనూ శత్రు ఏజెంట్లుగా గాని, శత్రు ఏజెంట్లకు సహాయ భూతులుగా ఉన్నవారుగాని ఒకతరగతి అనీ, బెంగాలు దౌర్జన్యవాదులు మరొక తరగతి అనీ, ఇతర చిల్లర పాపతు మూడవ తరగతి అనీ వీరందరూచేరి 1500 మంది ఉన్నారనీ వీరి విడుదలకు వంగ రాష్ట్ర ప్రభుత్వమువారు గాని, తదితరులుగాని ఇష్టపడరని తెలిపినారు.

ప్రతి ఆరుమాసముల పరిశీలన ఫలితముగ ఈ 1500 మందిలో ఎవ్వరూ విడుదలయినట్లు కన్పించుటకు. యుద్ధము పూర్తి అయి శాంతిభద్రతలు ఏర్పడిన తరువాత గాని "శత్రుఏజెంట్లు"లుగా బంధింపబడినవారి విడుదలగురించి ప్రభుత్వము ఆలోచింపదు. వంగరాష్ట్ర దౌర్జన్యవాదుల ప్రసక్తే లేదు. వారి నిర్బంధమునకు, యుద్ధమునకూ ఏమీ సంబంధములేదు. కనుక ఎంతకాలమైనను వీరు ఇలాగే రాగారములందు మ్రగ్గవలసినదే!

సరే ప్రభుత్వము రాజకీయ ఖైదీల విషయమున స్వాధీనమైన కాంగ్రెసు వాదులని, ఇతరులని విభజనచేసి మొదటి తరగతికి చెందినవారు నిర్బంధములో ఎవ్వరూ లేరని ప్రకటించెను. కాని ఇంకనూ 172 మంది రాజకీయ ఖైదీలు నిర్బంధమునందున్నట్లు ప్రభుత్వ ప్రకటనే తెల్పుచున్నది. ఇట్టి విచక్షణ, ఇట్టి విపరీత విడుదల విధానమును విరమించి వెన్వెంటనే "రాజకీయ ఖైదీలు" అందరినీ విడుదలచేయుట మంచిది

మనరాష్ట్రములకు సంబంధించి వేలూరు జెయిలులో నిర్బంధితులుగా ఉన్నవారిలో 8 మంది 1942 ఆగస్టు సంక్షుభితనలకు పూర్వమే నిర్బంధింపబడియుండిరి. వీరు ఫార్వర్డ్ బ్లాకిస్టులనియు, శత్రు ఏజంట్లతో సంబంధము కలిగియుండి రనియు ప్రభుత్వము భావించి వీరి నిర్బంధకాలమును ప్రతి ఆరుమాసములకూ ఒకమారు హెచ్చించుచూ ఉన్నట్లు కన్పించుచున్నది.

వేలూరు జెయిలునుంచి విడుదలైన కాంగ్రెసు కార్యవర్గసభ్యులు డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు ఈ ఫార్వర్డ్ బ్లాకువారందరూ తమ సభ్యత్వములకు రాజీనామా ఇచ్చివేసిరనియు, వీరందరూ ఇప్పుడు వెనుకటివలెనే కాంగ్రెస్ సిద్ధాంతముల నంగీకరించి నిష్కల్మషమైన కాంగ్రెస్‌వాదుల వలె నున్నట్లున్నూ తెలిపియుండిరి. కాని అధికారులు వారి రాజకీయాభిప్రాయములలో కలిగిన మార్పును గుర్తించినట్లు కన్పించదు.

1939 లో ఈ యుద్ధము సామ్రాజ్యవాద యుద్ధమని ప్రకటించి, దేశ వ్యాపిత విప్లవోద్యమమును ప్రారంభింప వలసిందని కాంగ్రెస్‌ను హెచ్చరిక చేసినవారు అనంతరం ఇది ప్రజాయుద్ధమని, ప్రజలు యుద్ధకృషికి తోడ్పడాలని ప్రకటించుటతో కారాగార విముక్తులై తమ కార్యక్రమమును బహిరంగముగ సాగించుకొనగలుగుచుండిరి. వారి పార్టీపై గల నిషేధమును తొలగించుటకు నాడు ఎట్టి అభ్యంతరములునూ కలుగలేదు. అభిప్రాయ మార్పునుగురించి వీరి ప్రకటనల నంగీకరించిన అధికారులు ఇప్పుడు ఫార్వర్డ్ బ్లాకు వారి విషయమై ఇట్లు ప్రవర్తించుటకు గల కారణములు దురూహ్యము.

నిర్బంధితులనువీలైనంత హెచ్చు కాలము కారాగారములందుంచు నుద్దేశ్యముతో ఈ క్రమానుగత విడుదల విధానమును అనుసరించుటలేదని మూడీగారు భారత శాసనసభలో ప్రకటించియుండిరి. అంతేగాక ఇంకనూ నిర్బంధమునందున్నవారి విడుదల, విడుదల వేగము, ఇప్పటికి విడుదలై స్వేచ్ఛగా ఉన్నవారి ప్రవర్తనమీద హెచ్చుగ ఆధారపడి ఉండునని కూడ వీరు తెలిపియుండిరి.

"విడుదలైనవారు సరిగా ప్రవర్తించుకొని, రాష్ట్ర ప్రభుత్వములకు సంకటములు కలిగింపకుండా ఉండిన ఎక్కువమందిని వేవేగంగా విడుదలచేయుటకు రాష్ట్రప్రభుత్వములు ప్రోత్సహింపబడును. విడుదల వేగం దాదాపుగ విడుదలైన నిర్బంధితుల మీదనే ఆధారపడి ఉన్నది." నాలుగు మాసముల క్రితం హోమ్‌మెంబరు మూడీగారు చేసిన ఈ ప్రకటనను అనుసరించియే రాష్ట్ర ప్రభుత్వములు, కేంద్రప్రభుత్వమూ ప్రవర్తించి ఉండిన నేడు రాజకీయ ఖైదీలనదగువారు ఒక్కరూ ఏ జెయిలులోనూ ఉండవలసినది కాదు. కాని ఇతరవిషయములు తోడైనకే, ఖైదీల విడుదల విషయములోనూ ప్రభుత్వ ప్రకటనకూ కార్యవిధానమునకూ పోలిక లేకుండెను.

వంగరాష్ట్రి కాంగ్రెస్‌నాయకులు శరత్ చంద్ర బోస్ విషయమై కేంద్రప్రభుత్వం అనుసరించిన వైఖరివల్ల కాంగ్రెస్ యెడ ప్రభుత్వాల ధోరణి ఏమీ మారలేదని గ్రహింపవలసి యున్నది. దాదాపు మూడు మాసముల క్రితము శరత్ బోసును విడుదల చేయజాలని పక్షమున ఆయన ఆరోగ్యమునకు అనుకూలముగ నుండునట్టి ప్రదేశమున కైనను మార్చవలసినదని గాంధిజీ కోరియుండెను. "శరత్ బోసు స్థితి ఆందోళనకరంగా ఉన్నది. కనుక వెంటనేవిడుదలచేయవలసింద"న్న కలకత్తా కార్పొరేషన్ విజ్ఞప్తికి "ఆయన ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నదన్న వార్త నిరాధారమైనది." అని కేంద్రప్రభుత్వము జవాబిచ్చెను.

దీర్ఘకారాగారవాసముల వలన భారత ప్రజానాయకులందరి ఆరోగ్యము చెడినది. కొందరు కారాగారములందే మరణించిరి. కస్తూర్బా అస్వస్థతా కాలమున ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిన వైద్య సౌకర్యములవల్ల కారాగారములం దెట్టి చికిత్సలభ్యమో స్పష్టమైనది. కాలయాపన లేక శరత్ బోసును వెంటనే విడుదల చేయుదురని ఆశించుచున్నాము.

ఇతర నిర్బంధితులనూ విడుదల చేసి బ్రిటిష్ భారత సంబంధములు ఇకమీదనైనను సమరసముగ నుండునట్లు చేయుదురని భావించుచున్నాము.

భారత వ్యవహారాలు

అట్లీ వైఖరి

లండను, ఆగస్టు 1 ప్రధాని అట్లీ, భారత వ్యవహారాలను చూస్తూండే బాధ్యతను వెంటనే ఆధినివేశాల కార్యదర్శికి అప్పగిస్తాడా, లేక భారతవ్యవహారాలను అధినివేశాల కార్యాలయానికి మార్చే విషయమై మంత్రివర్గం పూర్తిగా ఏర్పడిన తర్వాత ఆలోచించాలంటాడా అన్నది కార్మికపక్షం ఎన్నికలలో జయించిన నాటి నుంచీ ప్రశ్నగా ఉన్నది.

భారత వ్యవహారాలను చూసే శాఖ విషయంలో మార్పు తేవడానికి 1935 ఇండియా ఆక్టులో ఏమీ అభ్యంతరాలు లేవు కనుక కార్మిక ప్రభుత్వం ఏర్పడ్డంతోడనే భారత వ్యవహారాల శాఖను అధినివేశాల శాఖకు మార్చవచ్చునని లండన్లోని కొన్ని రాజకీయవర్గాలలో భావిస్తున్నారు.

ఆ విధంగా జరిగే మార్పు "నామకావాస్తే" గానే ఉంటుందన్నప్పటికీ దానికి కొంత ప్రాధాన్యం ఉండక పోదనీ, అట్లా చేయడంవల్ల పెత్తనాన్ని భారతీయులకు వప్పచెప్పడానికి బ్రిటన్ సర్వథా ప్రయత్నిస్తుందనేందుకు ఇంకా మంచి నిదర్శనం ఏర్పడుతుందనీ పరిశీలకులు అభిప్రాయపడుచున్నారు.

ప్రొఫెసర్ లాస్కీతో కేంబ్రిడ్జి మజ్లిస్‌వారి సంభాషణ

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ మజ్లిస్ అధ్యక్షుడూ, కార్యవర్గమూ ప్రొఫెసర్ హెరాల్డు లాస్కీని సందర్శించి సంభాషించిరి సంభాషణ సందర్భంలో కార్మికపక్ష సమావేశంలో చేయబడిన ఒక తీర్మానం గురించి చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

భారత స్వాతంత్ర్యంకోసం పాటుబడడానికి తానెప్పుడూ సంసిద్ధుడేననీ, పండిత జవాహర్లాల్ నెహ్రూతో, తదితర భారత నాయకులు విడుదలకావడం తనకు తృప్తి కలిగించిందనీ లాస్కీ అన్నాడు

భారత దేశం విషయంలో కార్మికపక్షంవారు అవలంబించబోవు విధానాన్ని గురించి మజ్లిస్ సభలో ఉపన్యసించవలసిందని మజ్లిస్ అధ్యక్షుడు సుబ్రతరాయ్ చౌదరి లాస్కీని కోరాడు

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో ప్రొఫెసర్ లాస్కీ శిష్యులైన భారత విద్యార్థులూ, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ మజ్లిస్ సభ్యులూ లాస్కీకి ఒక లేఖవ్రాస్తూ, భారత ప్రజాభీష్టం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందడంకూడా, భారత బ్రిటన్ దేశాల ప్రజలమధ్య సుహృద్భావం పెంపొందించేందుకూ లాస్కీ తన శాయశక్తులా పాటుపడాలని కోరారు.

ప్రొఫెసర్ కాట్లిన్ విశ్వాసం

ప్రస్తుత పార్లమెంటు హయాములో భారతీయుల కోరికలు నెరవేరతాయని తాను విశ్వసిస్తున్నట్లు ప్రొఫెసర్ జార్జి కాట్లిన్ అ ప్రై విలేఖరితో మాట్లాడుచు అన్నాడు,

ఏది ఎట్లా జరగాలన్న విషయంలో పార్లమెంటు సందర్భంలోవలె రాజీ పద్ధతి ఉండాలనీ, ఇన్నాళ్ళూ లేక సమావేశాలలో ఉద్భవిస్తూవచ్చిన విధానాన్ని అమలుచేసే అవకాశం ఇప్పుడు కార్మికపక్షానికి వచ్చిందనీ, వారు ఏమి విధానాన్ని అమలుచేయరనుకోవడానికి ఆస్కారంలేదనీ, బెవిన్ అన్నట్లు వీలైనంత త్వరలో ఇండియా ఆఫీసును రద్దుచేయడంతోటే ఆ విధానం అమలు కావచ్చునని ప్రస్తుతం భారత దేశంలో ప్రజాస్వామిక పద్ధతులపై ఎన్నికలు జరగడం అవసరమనీ కాట్లిన్ అన్నాడు.

కార్మికపక్షపు కార్యక్రమము

లండన్, జులై 29 గ్లోబ్ రాజకీయ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: బ్రిటన్‌లోని ఇప్పటి సోషలిస్టు ప్రభుత్వమువారు ఈ కింది 5 పనులను వెంటనే కొనసాగించాలని తీర్మానించుకున్నారు. ఈ క్రమము ప్రాముఖ్యాన్ని అనుసరించి వ్రాసినది.

1. జపానును గెలుచుట.
2 విస్తారమైన గృహనిర్మాణము.
3. పునర్నిర్మాణ కార్యక్రమానికి కావలసిన చేతులు దొరికేందుకు గాను సేవలను వెంట వెంటనే బర్తరఫ్ చేయడము.
4. ఇంటి అవసరంకూడా, విదేశాల ఎగుమతికి కావలసిన సరుకును ఉత్పత్తి చెయ్యడం.
5. సోషల్ ఇన్‌స్యూరెన్స మొదలైన సూత్రాలు అమలుజరపడం; ముఖ్యమయిన పరిశ్రమలను ప్రభుత్వము స్వాధీనం చేసుకొనడం

అట్లీ, మారిజన్ మొదలైన పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో తగ్గిందరపడి వదలి తప్పకూడదని అభిప్రాయపడుచున్నారు. గృహాలలో తృప్తి, శాంతి లభించనిదే సోషలిజంలోని మిగిలిన అంచాలు అమలుజరుపు ప్రయత్నించకూడదని వారు వాదిస్తున్నారు.

హాస్పిటల్ ఆఫ్ ఎన్ఫ్ కేర్, డాక్టర్ డాల్టన్ పన్నులలో కొన్ని తగ్గింపులు చేయవచ్చును మిత్రపక్ష మంత్రివర్గంలో స్టాఫర్డు క్రిప్స్ అధ్యక్షుడుగా పనిచేసిన ఎ. వి. ఎలెగ్జాండర్ గృహకార్యదర్శి కావచ్చునని, షిన్‌వెల్ ఇండస్ట్రీ కావచ్చునని కార్మికవర్గాలలో, సూచనలు బయలుదేరినవి.

గవర్నర్ల సభ

(1 వ పేజీ తరువాయి)

శాసనసభల ఎన్నికలు జరిపితే, అందుకు ముస్లింలీగూగాని, కాంగ్రెసుగాని ఏవిధమైన ఆక్షేపణా తెలియజేయదు. ఎన్నికలు జరపకపోతే కాంగ్రెస్ సంస్థలపై ఆంక్షలను ముందుగానే రద్దుచేయాలి, కాంగ్రెస్ ప్రచారకుల నందరినీ జైళ్లనుంచి విడుదల చేయాలి. అలా చేసినట్లయితేనే, ఎన్నికలలో కాంగ్రెస్ సంస్థ సక్రమంగా పనిచేసి, పోటీచేయడానికి వీలవుతుంది. అప్పుడు, ఎన్నికల ఫలితంగా ఏర్పడే వివిధ రాష్ట్రాల మంత్రివర్గాలనూ, కొత్త కార్యవర్గ పేర్లజాబితాలు పంపవలసిందని కోరవచ్చు. రాష్ట్ర మంత్రివర్గాల ప్రజాప్రాతినిధ్యాన్ని కాంగ్రెస్ గాని, లీగుగాని శంకించడానికి వీలుండదు. మంత్రివర్గాలు పంపించే పేర్లజాబితాలనుంచి వైస్రాయి తన ఇష్టంవచ్చినవారిని కొత్త కార్యవర్గంలో ఏర్పాటు చేసుకోవచ్చు.

ఈ పద్ధతిని అనుసరించినట్లయితే, పర్యవసానంగా భారత రాజకీయసమస్యను కాంగ్రెసు, ముస్లింలీగులు తేల్చవలసివస్తుంది. సిమ్లా సమావేశంలో పేర్లజాబితానే పంపడానికి నిరాకరించిన ముస్లింలీగు, కొత్త ఎన్నికలలో ప్రజాబలాన్నికి కట్టుబడి వుండవలసి వస్తుందని కొంతమంది వ్యాఖ్యాతలు అభిప్రాయపడుతున్నారు.

ముస్లిములు అధిక సంఖ్యాకులై వున్న రాష్ట్రాలలో-అస్సాములు కూడా కలుపుకొని-ముస్లింలీగుకు మెజారిటీ ఏర్పడే పక్షంలో, కేంద్ర కార్యవర్గంలో యథేచ్ఛగా ఐదుస్థానాలు లీగుకు లభ్యమవుతవన్నమాట.

ఐదు ముస్లిం రాష్ట్రాలలోనూ ముస్లింలీగుకు మెజారిటీ లభ్యం కాకపోతే, ఏమిటి చేయడమన్నదే ప్రశ్న?

రాజకీయంగా భారతదేశ పురోగమనం ఏ ఒకరాష్ట్రమో అడ్డుపడినంత మాత్రాన ఆగిపోకూడదనీ, ఏ రాష్ట్రమైనప్పటికీ ఆ విధంగా అడ్డుపడతానంటే బ్రిటిషు ప్రభుత్వం ఒప్పుకో కూడదనీ కూడా కొత్త ప్రతిపాదన కర్తలు కోరుతున్నారు.

కొత్త కార్యవర్గానికి ఏ రాష్ట్రమంత్రి వర్గమైనా పేర్లజాబితా పంపడానికి నిరాకరిస్తే, ఆ రాష్ట్రగతిని ఆ రాష్ట్రానికే వదలివేయాలని కూడా వీరు సూచిస్తున్నారు. తనకు మంత్రివర్గాలు పంపించే జాబితాలలో నుంచి వైస్రాయి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవలసి వుంటుంది.

మొత్తంమీద ఈ పద్ధతిలో వైస్రాయి కార్యవర్గ నిర్మాణాన్ని గురించి ఇక్కడ చాలామంది చర్చిస్తున్నారు.

శాసనసభల ఎన్నికల విషయంలోనూ, కాంగ్రెసుసంస్థలపై ఆంక్షల తొలగింపు విషయంలోనూ, కాంగ్రెసుఖైదీల విషయంలోనూ రాష్ట్రీయగవర్నర్లు వైస్రాయికి తమసలహాలను ఇస్తారనే తెలుస్తున్నది.

రాజకీయ ప్రతిబంధకను సడలించడానికి ఏమిచేస్తే బాగావుంటుందో కూడా ఈ సమావేశంలో ఆలోచిస్తారు

కొత్తప్రస్తావాయి కార్యవర్గనిర్మాణానికి పైవెచ్చిన కొత్తప్రతిపాదనను, దాన్ని అమలుజరిపితే ఏర్పడేశాంతి భద్రతల పరిస్థితినీ గురించికూడా గవర్నర్లు వైస్రాయి చర్చించుకోవచ్చు

రెండురోజులు చర్చ

వేవెల్ అధ్యక్షతం కింద ఇక్కడ ప్రారంభమైన గవర్నర్ల సమావేశం రెండు రోజులపాటు జరుగుతుందని (1, 2 వ తేదీలు), ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు ఈ సమావేశంలో ఏ అంశాలను గురించి చర్చిస్తారో అధికార ప్రకటన ఏదీ వెలువడలేదు. కేంద్ర, రాష్ట్ర శాసనసభల ఎన్నికలను గురించి మిగతా రాజకీయ ఖైదీల విడుదలను గురించి, వీరు బహుశా చర్చించవచ్చునని రాజకీయవర్గాల అభిప్రాయం.

గవర్నర్ల సమావేశం న్యూఢిల్లీలో వైస్రాయి భవనం లోనే జరుగుతున్నది. ఉదయం 10 గంటల వరకూ, తిరిగి సాయంత్రం 3-15 గంటల మొదలు 6-15 గంటలవరకూ ఈరోజు రెండుసార్లు సమావేశమైనారు. 2-వ తేదీన తిరిగి కలుసుకుంటారు మద్రాసు గవర్నరుకూడా సభకు హాజరైనాడు.

అహమ్మదాబాదుహిందూ సభలో చీలిక

అహమ్మదాబాదు, జులై 30 హిందూమహాసభ నాయకులగు శ్రీ వి. డి. సవర్కారుగారికి సమర్పించుటకు స్థానికహిందూ మహాసభవారు కొంతద్రవ్యము వసూలు చేసియుంచిరి ఈ ద్రవ్యమును స్వీకరించుటకు రానియెడల తాము నిరశనవ్రతమునకు గడగుదెమని హిందూమహాసభలో ఒకపక్షమువారు సవర్కారుగారిని బెదరించియుండిరి ఈ ద్రవ్యమును స్వీకరించుకువచ్చిన యెడల తాము నిరశనవ్రతము ప్రారంభించుదుమని వెదరించుచు యిప్పుడు మరొకపక్షమువారు సవర్కారుగారికి తంతి వార్తాపంపియున్నారు. (అ. ప్రె.)

విద్యుచ్ఛక్తిమంత్రి కావచ్చునని, మిస్టర్ ఎలెన్ విల్కిన్‌సన్ ఆహార ప్రత్యయంత్రి కావచ్చునని కార్మికవర్గాలలో, సూచనలు బయలుదేరినవి.

ప్రభుత్వ కర్తవ్యం

(1-వ పేజీ తరువాయి)

నూతన బ్రిటిషు ప్రభుత్వముపై మనము పెట్టుకొన్న ఆశలు ఈ వేళకపోయిన యెడల సాధ్యమైనంత త్వరలో క్రొత్త ఎన్నికలు జరుగుటకు మనము ప్రయత్నింపవలెను, ప్రోత్సాహము చేయవలెను. ఏ సందర్భములోనైనను ముస్లిం సమస్య పరిష్కరింపకుండ ఆపియుంచుట ప్రజాక్షేమమునకు భంగకరము. రాజ్యాంగవిధాన సమ్మతముగాను; తిరిగి తలఎత్తకుండాను ఈ సమస్య పరిష్కారమగుటకు సమస్యను ముస్లిము వోటర్ల యెదుటనుంచి, వారి నిర్ణయముపొందు టొక్కటే మార్గము. ఈ సూచనను జిన్నాగారు సంతోషపూర్వకముగా ఆమోదించిరి. మనస్థితి యేమో, జిన్నాస్థితియేమో అప్పుడు స్పష్టంగా తెలియగలదు. అప్పుడు ఆయన తన పంథాను నిర్ణయించుకొనవలసి యుండును దేశమును సందిగ్ధావస్థలో నుంచజాలదు.

అప్పుడు ప్రతిమెజారిటీ రాష్ట్రము ప్రజల పోటుపై ఆధారపడు నిర్ణయముగా నిలుచు అవకాశముపడును తాము ప్రత్యేకంగా వుండగోరుచున్నారా లేక తక్కిన భారతదేశముతో కలిసియుండగోరుచున్నారా అను విషయముపై వారు నిర్ణయము చేయవచ్చును ముస్లిమ్‌లీగుతో మనకు ఒడంబడిక కుదరనియెడల-కుదరదనుటకు అనేక సూచనలు కలవు- ముస్లిమ్‌లీగుపై బలవంతంగా పరిష్కార మంటగట్టుటకు ఎన్నికదాని ఫలితము ఏ కైక సాధనమైయున్నది.

సంస్థానములు, ముస్లిమ్ మెజారిటీ రాష్ట్రములు భారత యూనియనులో చేరునా, చేరవాయను ప్రసక్తిలేకుండ రాష్ట్రములు యూనియనును సాగించగోరునప్పుడే భారత ప్రతిష్టంభనము తొలగగలదు. భారత యూనియను యేర్పడి, జాతి కార్యకలాపములు సాగినకొలది యిప్పుడు ప్రతికూలముగా నున్నవారును, సంశయగ్రస్తులై యున్నవారును-, రాష్ట్రములైనను సరే సంస్థానములైనను సరే-దానిలో చేరెదరు.

ఈ సమస్యకు కీలకస్థానము పంజాబు. పాకిస్థాను కోర్కెకు అంతిమ సమాధానము పంజాబులో నొసంగబడుచున్నది యూనియనిస్టు మంత్రివర్గమువారు పాకిస్థాను వాంఛింపని యెడలను, వారు కోరుచుండు రాష్ట్రములకు సాధ్యమైనంత సంపూర్ణ స్వాతంత్ర్యమే మైన యెడలను, వారి విషయము స్పష్టము చేయవలెను. కాంగ్రెసుతో చేతులు కలిపి జిన్నాను ఓడింపవలెను. సిమ్లా సభలో జిన్నాను ప్రతిఘటించి, తమ ప్రతిఘటనమును ఆసాంతము కొనసాగింపక పోవుటవల్ల ప్రయోజన మేమియు వుండదు.

సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరుగుటకు మనము సంసిద్ధులమై యుండవలెనని పైని చెప్పిన దానివల్ల స్పష్టము కాగలదు. వ్యక్తిగతములగు స్పర్థలు పెట్టుకొనకుండ, అన్ని పక్షములవారు ఏకమగుటయే యిట్లు సంసిద్ధమగుటకు ఉత్తమమార్గము రాష్ట్రములలో ప్రజాప్రతినిధి పక్షముల వారు భారత రాజకీయములతో సంబంధము లేకుండ రాష్ట్రీయ ప్రభుత్వ నిర్వహణ భారము వహింపవలెను ప్రజల కష్టములు చెప్ప నలవికానంత యెక్కువయైనవి కనుక ఈ విషయమున అశ్రద్ధ పనికిరాదు. ప్రజాప్రతినిధి మంత్రివర్గములు అధికారము వహించుట మంచిదైన యెడల యీవర విషయములను విచారించి, అధికారమును మరల స్వీకరించు కర్తవ్యమును ఆపియుంచుట అసంగతము. ప్రజాప్రతినిధి ప్రభుత్వములు బాగుగా పనిచేయుండెను. ఇప్పుడు వానిని పునరుద్ధరించిన యెడ కాంగ్రెసును లీగుకు కొత్త ఒకంబడికయేమియు లేకుండానే వానిని పునరుద్ధరింప వచ్చును. సిమ్లాసభలో జిన్నాగారు ఘబుగా ప్రవర్తించి యుండిన యెడల వ్యవహారము ముందుకు సాగియుండెడిది. రాష్ట్రీయ ప్రభుత్వముల విషయము విచారణకు వచ్చియుండెడిది. రాష్ట్రీయ ప్రభుత్వముల విషయమై మరలులు కోరుటకు యిప్పుడావయనకు వీలుకలేదు. 2½ సంవత్సరములు అమలులో నుండిన 1935 సం॥ పు ఇండియా చట్టమును తిరిగి అమలు చేయవలసియున్నది ఇదివరకు కంటె కలలు కట్టుగా పనిచేయు విషయము. ఈ కలిసికట్టుకు ప్రతిబంధకము. కాని విధమున మైనారిటీ పక్షములు చేగ్చుకొను విషయము మెజారిటీ పార్టీ ఆలోచించు అవకాశము వుండునని పేరుగా చెప్పనవసరములేదు దీనికిని బలవంతంగా యేర్పడిన కోయిటకు ప్రభుత్వమునకును భేదములు.

ఇదొక్క అంశమునకు మాత్రమే సమాధానమెయవలసి యున్నది. పైని చర్చించిన విషయము కేంద్ర ప్రభుత్వమునకు విధి రాష్ట్రములు ప్రతినిధులను పంపు పద్ధతి మహమ్మదీయులకు నష్టదాయకమని కొందరు ఎత్తిచూపుచున్నారు వారు అట్లనే ఎన్నికలు జరిగి యెడల ఈ వాదములో సత్యమియు వుండవలదు ముస్లిం మెజారిటీ రాష్ట్రములలో ముస్లిమ్‌లీగు ఒయించి ఆ రాష్ట్రముల యందలి ముస్లిం ప్రముఖులు పాకిస్థాను వాదించు మన్నారనిగాని, తాము ముస్లిములు ప్రతినిధులనిగాని నిరూపించు అవకాశం వుండును. కనుక నిర్ణయమును వాయిదా అంగీకరించుట తప్పగును. ఈ ఎన్నికలు జరుగువరకు త్వరలోనే అవి జరుగునని రాష్ట్రములు ప్రస్తుత బలిమి తాత్కాలిక ప్రభుత్వము నందు ప్రతిపక్షం చుట్టుగా అధ్యక్షపేమియు వుండదు

పట్టణ వార్తలు

సంవత్సరం, జిల్లాలో పశ్చిమ తాలూకాయందున్న ఎలమర్రు, సున్నంబొట్లం, ఓబసముద్రం, పూనగుం, మంగోడు, కలూరు గ్రామాలు, నెల్లూరు జిల్లాలో మూరూరుపాడు తాలూకాలో జులయి 1 తేదీ నుండి చేర్చబడినవి

మహామంత్ర భజనమండలి

శ్రీ పోడశేనాము సప్తాహ మహోత్సవం నందు యీ రాత్రి 9 30 గంటలకు నెం 24 నారాయణమొదలి వీధియందు ఆంజనేయ స్వాముల వారి ఉత్సవం జరుగును.

పరిశ్రమల చిత్రకళ

పరిశ్రమల కుపయోగపడు చిత్రకళా ప్రదర్శనమును సర్ ఎస్ వి. రామమూర్తి గారు 3-వ తేదీన 5-30 గం॥లకు ప్రభుత్వ లలితకళా పాఠశాలయందు తెరవెదరు.

న్యా॥ పి. వి. రాజమన్నారు

న్యా॥ పి వి రాజమన్నారుగారు 3 వ తేదీ శుక్రవారం సాయంత్రం బయలుదేరి ఆంధ్ర లాకాలేజి ప్రారంభోత్సవం చెయ్యబానికి బందరు వెడుచున్నారు. ఆదివారం తిరిగి మద్రాసు వస్తారు.

శనివారంనాడు న్యా॥ రాజమన్నారుగారికి బందరు పురపాలక సంఘం, బార్ అసోసియేషను సంగీత పరిషత్తువారు సన్మానపత్రాలు సమర్పిస్తారు.

గీతోపన్యాసం

సైదాపూరు వెనడేహాలులో 3 వ తేదీ సాయంకాలం 6-45 గం॥లకు ప్రొఫెసర్ డి. ఎస్. శర్మగారు భగవద్గీతనుగూర్చి ఉపన్యసింతురు. పిఠాపురం మహారాజాగారు అధ్యక్షత వహించుదురు.

చేనేత వస్త్రాల కంట్రోలుతీసివేత

కేంద్ర ప్రభుత్వంవారు సూచించిన చేనేత వస్త్రాల కంట్రోలు చర్చించుటకు అ. భా. చేనేత సహకార సంఘ సభ నాగపూరులో ఆగస్టు 10 వ తేదీన జరుగును. యస్ వెంకటేశ్వరనుగారు ఐ. సి. యస్. ఆ సభకు హాజరగుదురు.

వేవెల్‌కు సూచన

(1-వ పేజీ తరువాయి)

కమిటీసభ్యులను విడుదలచేయడం; రెండు శాసనసభలకు ఎన్నికలు జరపడం.

ఈ తాత్కాలిక ఏర్పాటులో మొదటి పరతు లార్డ్ వేవెల్ పాటించాడు. కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులు విడుదలైనారు.

వివిధరాష్ట్రాల గవర్నర్లతో సంప్రతించిన మీదట శాసనసభల ఎన్నికల విషయంలో తన నిర్ణయాన్ని కార్యవర్గసభ్యులకు తెలియజేస్తానన్నాడు

గవర్నర్ల సమావేశం ఇప్పుడు న్యూఢిల్లీలో జరుగుచున్నది

బ్రిటనులో కార్మికప్రభుత్వం వచ్చిన కారణంగా పరిస్థితులు మారిపోతే, తప్పక కేంద్రశాసనసభ శీతవృతు సమావేశం ఆగస్టు 22 వ తేదీన గాని, ఒకవారంరోజులు తర్వాతగాని జరగడానికి అవకాశం వున్నది.

నాయకత్రయ సమావేశం

1 వ పేజీ తరువాయి

జర్మనీని పరిపాలించే విషయంలోనూ, పోలెండుతో జర్మనికిగల రూర్పు సరిహద్దు విషయంలోనూ సమాధానం కుదరింది.

మూడు దేశాల విదేశాంగమంత్రులు పోలెండు రాయబారవర్గం చెప్పిన విషయాలను విన్నారు. తర్వాత రష్యా విదేశాంగ మంత్రి మొలటావ్ పోలెండు వారి కోరికలను బట్టపరిచారు. పోలెండు సరిహద్దు ఓడర్, నీస్సీనదులవరకూ ఉండాలని పోలెండువారు కోరారు. ఆప్రకారం బాల్టిక్‌లోని ప్రధానరేవు పట్టణం స్టెటిన్ పోలెండులోకి వచ్చేస్తుంది.

డార్డినెల్స్ జలసంధి విషయంలోనూ, జర్మనీనుంచి రాబట్టుకొనే నష్టపరిహారాల సందర్భంలోనూ ఇంకా సమాధానం కుదరలేదనీ, ఈ సమస్యలను విదేశాంగమంత్రులు చర్చిస్తారనీ తెలుస్తోంది

డార్డినెల్స్ విషయంలో తనకూటర్కీకే సంధి జరగాలనీ, ఆ సంధిప్రకారం టర్కీలోని స్థావరాలు రష్యాకు వెందాలనీ రష్యా అన్నది ఆ విషయంలో అన్ని రాజ్యాలవారికీ సౌకర్యం ఉండాలని అమెరికా, బ్రిటన్ అన్నాయి దారిలో ప్రతిష్టంభనం వచ్చింది

నష్టపరిహారాల విషయంలో-యుద్ధసమయంలో తాము శత్రుప్రదేశంనుంచీ, విముక్త దేశాలనుంచీ తీసుకుపోయిన యంత్రాలూ, పరుసంపదా నష్టపరిహారాలకింద రాకూడదని రష్యా అన్నది. అందుచేత ప్రతిష్టంభనం ఏర్పడింది

ప్రకటన

శ్రీ సింహాచలం దేవస్థానం యిలాకా పుట్టుకొచ్చిన బంగళాలో 1854 ఫసలీలో జమవచ్చిన, 8937 పౌనులు జట్టు 80–8–45 తేదిని, శ్రీ సింహాచలం కోవెల ఆఫీసులో మధ్యాహ్నం 5 గంటలకు శ్రీ యెస్టేటు కలెక్టరువారు బహిరంగముగా యేలాం వేయుదురు. బెంగాల్ నాగిపూర్ రైల్వే లైనులోయున్న సింహాచలం స్టేషన్ కు పూరు 3 మైళ్లుమాత్రము. వివరములు తెలుసుకొనగోరువారు శ్రీ సింహాచలం దేవస్థానం ఆనరేరు గారికి వ్రాసిన తెలుసుకొనగలరు.

(Sd) C. A. Ramakrishnan,
Estate Collector

నోటీసు

బాపట్ల సబ్ కోర్టులో
S. C. 20/44.

వాది: చుండూరి సుబ్బారావు.
ప్రతివాదులు: బెల్లాన విశ్వనాథశాస్త్రి వగైరా
1-వ ప్రతివాది: బెల్లాన విశ్వనాథ శాస్త్రి అనువారికి.

సదరు నెంబరులోని వాది మీమీద ఫస్టయింటు పరిహారముల నిమిత్తము దావా తేగా మీ ఆక్షేపణల నిమిత్తము 4-8-45-వ తేదీ నాయిదా వేసినారు. మీకు ఆక్షేపణలున్నచో పై నాయిదా నాడు హాజరగలు 10 గంటలకు పైకోర్టువారియెదుట హాజరై మనవిచేసుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును

కోన ప్రభాకరరావు పంతులు,
వాదిపక్షపు అడ్వకేటు.

కావలెను

కర్నూలు జిల్లాబోర్డు ఆఫీసు.

కర్నూలు జిల్లాలోని హయ్యర్ గ్రేడ్ యిలిమెంటరీ స్కూళ్లలో రు. 25/- 2/2-45 స్కేలువిూద, గవర్నమెంటు రేటుప్రకారము హెచ్చుభత్యముల అలవెన్సులతో, టీచర్ల వుద్యోగములకుగాను, సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు అయిన టీచర్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. యే కులమునకు చెందినవారైనను, స్త్రీపురుషులు దరఖాస్తులు పంపుకొనవచ్చును. వయస్సు, కులము మొదలైన వివరములతో దరఖాస్తులు దిగువ సంతకము దారునకు 10-8-45 లోగా చేరునట్లు పంపుకొనవలెను.

కర్నూలు జిల్లాబోర్డు, 25-7-1945. { బి. పి. శేషారెడ్డి, ప్రెసిడెంటు.

కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసు,
చిలకలపూడి.

సెకండరీ స్కూళ్లలో దిగువ విషయములను బోధించుటకు రు 65-5/2-100/65 స్కేలులో, కెలకు రు 18/- ల హెచ్చుభత్యముల అలవెన్సులతో పని చేయుటకు బ్రాహ్మణులు తప్ప తదితర కులములోని బి. యిడి. అభ్యర్థులనుండి, 15-8-45 తేదిలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) సైన్సు (ఫిజిక్సు, కెమిస్ట్రీ)
(2) మాథమాటిక్సు
(3) హిస్టరీ

డిస్ట్రిక్టుబోర్డు ఆఫీసు, కృష్ణా, చిలకలపూడి. 26-7-1945. { ఎం. హుమాయూన్, ప్రెసిడెంటు.

అనంతపూర్ డిస్ట్రిక్టు హోల్ సేల్ కో-ఆపరేటివు స్టోర్సు, లిమిటెడ్,
అనంతపురము.

దిగువ ఉద్యోగములకు అభ్యర్థులు కావలెను.

1. అకౌంటెంటు: జీతము స్కేలు రు 100-5-150. కనీసయోగ్యత: బి. కి. ఏ. నగదు సెక్యూరిటి రు 250/- లున్నూ అదే మొత్తమునకు స్వంతపూచీయున్ను

2. డిపోమేనేజర్లు: తాలూకా సెంటర్లలో హోల్ సేల్ స్టోరులకొక్క డిపోల చార్జి తీసికొనవలెను. జీతము స్కేలు రు 80-5-100. కనీసయోగ్యత: కో-ఆపరేటివు ట్రేయినింగుతో ఎస్. ఎస్. ఎల్. సి. గాని యింటర్ మీడియేట్ వరకు చదివిగాని వుండవలెను. పెట్టె చేసిన అభ్యర్థులు రు 1,000 లు నగదు సెక్యూరిటియున్ను అదే మొత్తమునకు స్వంతపూచీయున్ను యిచ్చి నిలకడగా వుండవలెను.

దరఖాస్తులు దిగువ సంతకముదారునకు 15-8-1945 లోగా అందునట్లు పంపుకొనవలెను.

అనంతపురం, 29-7-45 } ఎం. మల్లిరెడ్డి, ఎం.ఏ., బి.ఎల్., ప్రెసిడెంటు

సంపాదకలేఖలు

వేరుసెనగపిండి సప్లయి

వి. వీరబ్రహ్మం గారు (కడపజిల్లా (వయా) మైదుకూరు ఆనందాశ్రమం నుండి) ఇలా వ్రాస్తున్నారు: —

కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకాలో రైతులకు కావలసిన వేరుసెనగ పిండిని, రైతులు వ్యవసాయశాఖవారి దగ్గిరా, ప్రొద్దుటూరులోని వర్తకుల దగ్గిరా కొనవలసియుంది. వ్యవసాయశాఖ వారికి సరుకు సరిమే రావడంవల్ల, రైతులకు కావలసిన వేరుసెనగ పిండిని ఇవ్వలేకున్నారు. 'కంట్రోలు రేటుకు ఇవ్వండి' అని అడిగితే, మావద్ద స్టాకులేదని మిల్లువారూ, వర్తకులూ అంటారు.

ఈ తాలూకాలో దాదాపు 17 వేల ఎకరాల వరి, 2 వేల ఎకరాల ఉల్లి, 15 వందల ఎకరాల పసుపు, 2 వేల ఎకరాల జొన్న, వంద ఎకరాల చెరుకు సాగుఅవుతూన్నది. ఎకరానికి సాధారణంగా 5 మూటల వేరుసెనగ పిండిని వేస్తారు. ప్రతి రైతుకూ కంట్రోలు రేటుకు వేరుసెనగ పిండి అందకేపోయినట్లే ఈ కింది విషయాలు ప్రభుత్వం అమలు జరపాలని కోరుతున్నాము.

రైతులకు కావలసిన పిండి ఎంతో గ్రామస్థులచేత జాబితావిధిగా వ్రాయించాలి. సరుకునుపూర్తిగా ప్రభుత్వంస్వాధీనం చేసుకోవాలి. ఇందుకు వీలులేకపోతే, డిమాండ్ స్ట్రేటరు ఉత్తరువులేనిదే వ్యాపారులు అమ్మకూడదని చేయాలి. గ్రామస్థుల లిస్టుప్రకారం ప్రతి రైతుకూ కావలసిన పిండికి డిమాండ్ స్ట్రేటరు కూపను ఇచ్చేట్టూ, కూపను చూపించగానే వ్యాపారులు పిండి ఇచ్చేట్టూ చేయాలి. వ్యాపారులు కూపను పద్ధతిపైనే పిండిని ఇచ్చేట్లు చేయాలి.

* * *

ఎయిడెడ్ పాఠశాలల మేస్టర్లకు యుద్ధబత్తెం

బోర్డు పాఠశాలల ఉపాధ్యాయులకు యుద్ధబత్తాన్ని 16 యూ.లకు వరకూ పెంచారు. ఎయిడెడ్ పాఠశాలల్లో చదువు సంతృప్తికరంగా ఉన్నదని ప్రభుత్వం గుర్తించింది. అయినా ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు యుద్ధబత్తెము 8 యూ. మాత్రమే. వీరికిని బోర్డు ఉపాధ్యాయుల వలెయుద్ధబత్తెములు 16 వరకూ పెంచి, వారికివలెనే స్కేల్సుఉండేట్టు చేయ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

ఎన్. జగన్నాథరావు.

* * *

చేలకు నీటి తహతహ

కడప-కర్నూలు కాలువ మల్లేశులపల్లి దగ్గిరకు వస్తున్నది. వారంరోజుల నుంచీ కాలువలో నీరుత్రాగుతూ తిరిగారావడంలేదు. రాజోలు దగ్గిరనుంచి మైదుకూరు వెళ్ళేదాకా ఈ ఆధారంకింద 40 వేల ఎకరాల ఆయకట్టుఉంది. వరి, ఉల్లి, కొర్ర, పసుపు వేశారు. రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నారు. త్వరలో నీళ్లురాకపోతే పైర్లు ఎండిపోతవి. ప్రభుత్వం వెంటనే నీటివిడుదల చేయగోరుతున్నాము.

వి. వీరబ్రహ్మము.

* * *

నూలు సరఫరా

తెక్కలి తాలూకా చేనేత పనివారల మగ్గాల జాబితా తయారు చెయ్యడంలో చాలా మగ్గాలు జాబితాలో నమోదు కాలేదు. సంతజూమ్మాళి గ్రామంలో నూలు సప్లయికాక, కొన్ని కుటుంబాలకు అన్నంకూడా కరువైపోయినవని కె. హరికృష్ణ చౌదరిగారు యిలా వ్రాస్తున్నారు. చేనేత సంఘంవారు తయారుచేసిన మగ్గాల జాబితాను మంజూరుచేసి, దానిప్రకారం నూలుసప్లయిచేయ అధికారులను కోరుతున్నాను.

* * *

తుండ్లసంఘం

అనంతపురంజిల్లాలో మిల్ మేడ్ తుండ్లు తెచ్చి అక్రమంగా వేసి కట్టిన సరుకును పేదలకు అమ్మే వ్యాపారులకు సప్లయి నిలకడించబడింది. సప్లయికాని వారు వ్యాపారులకు తుండ్లు సప్లయిచేయించి సరిగా కోటా వచ్చేట్టుచూడ కోరుతున్నారని జి. సుబ్బప్పారావుగారు వ్రాస్తున్నారు.

ఒరిస్సాలోని ఆంధ్రప్రాంతాలు

చెన్నరాజధానికి బదలాయించవలెను

కోరంగిపుర సభా తీర్మానములు

కోరాపుట్టిజిల్లా కోరంగిపురంలో జులై 27 నతారీఖున ఏ. సత్యనారయ్య నాయుడుగారి అధ్యక్షతన ఆంధ్రులసభ జరిగింది. ఉపన్యాసకుడు నిఖిలోత్కళ ఆంధ్రమహాసభా కార్యదర్శి సి. నారాయణమూర్తిగారు ఆంధ్రుల స్థితినిగురించి ఉపన్యసించారు. ఓడ్రులు గురజాతీయమును నిరసించారు. పేద విద్యార్థులకు ఫీజురాయితీగా ఉపకారవేతనాలిస్తానందుకు అధికారులను విమర్శించారు. పేదరికము అంధారికి ఉండేటి గాని ప్రత్యేకభుక్తం కాదన్నారు. మనకు బలగం తక్కువకాదు. అభిమానిపోము. మన హక్కులను, సంస్కారాలను కాపాడుకోవలెనని ప్రబోధించారు. శ్రీపాద వేంకటేశ్వర్లుగారు విశాఖాంధ్ర వాణి జేస్తున్న కృషిని తెలియజేశారు. డామిలైలు కమిటీ రిపోర్టును నిరసిస్తూ, ఉత్కళ విద్యాలయంలో తెలుగు సను ప్రధాన భాషలలో నేర్పవలెననిన్నీ, కోరాపుట్టి గంజాం జిల్లాలను మద్రాసు రాజధానిలో చేర్చవలెననిన్నీ, ఒరిస్సా ఆంధ్రులకు ఆంధ్ర, మద్రాసు విద్యాలయాల వారు ఎక్కువ ఫీజు కలిగించాలనిన్నీ, ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసేవారు ఓడ్రం నేర్చవలెననే నిర్బంధం రద్దుచేయమనిన్నీ సభవారు తీర్మానించారు.

కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘ వార్షికోత్సవం

కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘ (21-వ) వార్షికోత్సవం జులై 28 న డాక్టరు ఏ. ఎం. చాక్సుగారి అధ్యక్షతన జరిగింది. జి. శివరావుగారు స్వాగతం చెప్పారు. ఎం. డి. పాల్ (డి.ఇ.ఓ.) గారు సభను ప్రారంభించారు. యుద్ధానంతరం విద్యా విషయాల్లో రాబోయే సంస్కరణల్లో కుల మత జాతిభేదాలు లేక ఎల్లరికీ విజ్ఞానం కలిగించి ఒక ఉన్నతాదర్శముకై జీవితాన్ని భారపోయటానికి తయారుగా ఉన్నవారిని ఉపాధ్యాయులుగా తర్ఫీదుచేయాలని అధ్యక్షులు చెప్పారు. పాఠశాల – కళాశాలలలో ప్రవేశం విషయమై సుందరశేషయ్యగారు ఒక తీర్మాన ప్రారంభించారు. వృత్తి పాఠశాలలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని జి. శివరావుగారు అన్నారు.

ప్రభుత్వంవారు నిర్ణయించిన ప్రకారం యుద్ధ భత్యాలను ఉపాధ్యాయులకు అందచేయటానికి పాఠశాలా నిర్వాహకులకు చాలినంత ద్రవ్యమి వ్వాలి. ఇంగ్లీషులో నాన్ డిటైల్స్ స్కూలు ఫైనలుకు ఏర్పాటు చేసినట్లు 4, 5 ఫారాలలోకూడా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. స్కూలు ఫైనల్ పరీక్షల పుస్తకాలు మేనెల ఆఖరులోగా అందచేయాలి. ఈసాలున జూలై నెల ఆఖరులోగా ఇంగ్లీషు తెలుగు పుస్తకాలు వచ్చినని గాన, పిల్లలకు కొంత భాగం పరీక్షకు లేకుండా చెయ్యాలి. స్కూలుఫైనలుకు ఇన్లీ విద్యార్థులు పట్టిని ఫ్రీబరిగ 15 లోగా పంపునట్లు చేయరాదు, ఆంగ్ల భాషా బోధనకై ప్రత్యేకం ట్యూటర్లను ఏర్పాటుచేసి, 3 వ ఫారం తరువాత పబ్లిక్ పరీక్షలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని తీర్మానాలు చేశారు.

విద్యార్థినులకు ప్రవేశనిరాకరణ

అల్మోరా సభా తీర్మానములు

అల్మోరా, జులై 30: జిల్లాలో అల్మోరాలో స్థాపన అయిన వీరశైవ కాలేజీలో బాలికలకు ప్రవేశము లభించని విషయమై నిన్న డా॥ మహాదేవ్ గారి అధ్యక్షతన సభారంభ జరిగింది. కాలేజీ పాలకవర్గం వారు వెంటనే బాలికలను చేర్చుకోవాలని, మద్రాసు విద్యాలయం పైన ఛాన్సలరు అలాగు తీర్పు ఇవ్వవలసిందిగా అధ్యక్షులు చెప్పారు. స్త్రీల విద్యాభివృద్ధి గురించియు, విద్యాగతులపల్లు కలిగే మేలును గూర్చియు ఆయన విస్తారం మాట్లాడారు. జి. శివరావుగారు యీ అన్యాయం గురించి ఉపన్యసించి బాలికలను చేర్చుకోవలెనని పాలకవర్గంవారిని మద్రాసు విద్యాలయం వారిని కోరుకూ తీర్మానం ప్రవేశపెట్టగా సభవారు ఏకగ్రీవంగా తీర్మానించారు. జస్టిస్ పార్టీలవద్దకు ఇందు నిమిత్తం హోమ్ సీతారామశాస్త్రి, యం. రేవణసిద్ధయ్య, డా॥ మహాదేవ్ పతిగారు రాయబారం పోయి తీర్మానించారు.

నెల్లూరు

నెల్లూరు పెన్నానదికి జులై 30 న వరదలు వెల్లువరాగా ఆనకట్టమీద వస్తున్న బండివారు, బండి వస్తువులు కొంత మేరకు పోయినవి. అవి పట్టుచేసి గాని, బండి మనుష్యులు కొట్టుకుపోలేదు. ఆయితా ప్రాణనష్టంలేదు. పడవవారు మనుష్యులను ఒడ్డు చేర్చారు.

బ్రిటిష్ కార్మికపక్ష విజయం

అమెరికన్ టోరీల చిరాకు: ప్రాతికూల్యం

(యూనైటెడ్ ప్రెస్)

లండను, జులై 31: బ్రిటనులో కార్మికపక్ష విజయం ఎవల అమెరికాలోని ఆర్థికవృద్ధి నిరోధక ఆర్థికవర్గాలవారు సుముఖంగాలేదు. తమ ప్రతికూలభావాన్ని బాహాటంగానే కనబరుస్తున్నారు.

అమెరికా ఏ దేశంలో ఏ ఆర్థిక ఒడంబడికను చేసుకున్నప్పటికీ తమ (అమెరికనుల) ఇష్టంవచ్చినప్పుడు ఒడంబడికను త్యజించడానికి వీలుగా ఒక క్లాజు వుండాలని ఈ ఆర్థిక వర్గాలవారు సూచిస్తున్నారు. ఈ క్లాజును బ్రిటనుపైనే ప్రయోగించాలని వారి ఉద్దేశం. బ్రిటను ఎవల అమెరికన్ ఆర్థికవిధానం మారాలని ప్రభుత్వ శాసనాలపై వీరు ఒత్తిడి చేస్తున్నారు.

బ్రిటిష్‌వారు అవలంబించే "స్టేట్ సోషలిజం" విధానానికి అమెరికన్ ప్రభుత్వం ఆర్థికంగా ఎట్టి సహాయమూ చేయకూడదని ప్రెసిడెంటు ట్రూమన్ స్వదేశం రాగానే అమెరికన్ టోరీలు కోరవచ్చు.

స్త్రీపురుషుల హత్య

కడప, జులై 30: రాజంపేటతాలూకా పొట్లంపల్లి గ్రామంలో ఒక పురుషుడు ఒక స్త్రీ పగలు పదిగంటలకు హత్య అయినట్లు తెలిసి పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. ఆ స్త్రీపేరు పెండెమ్మ, పురుషుడు సరనింహులు అనే జిల్లాబోర్డు ఎలిమెంటరీ పాఠశాలా ప్రధానోపాధ్యాయుడునని తెలుస్తున్నది.

పెనుకొండ

వారం రోజులనుంచీ మేఘాలు దట్టంగా పట్టి నా పన్నం కురియడం లేదు. చెరువుకు నీరు రాలేదు. నీటికి చాలా యిబ్బందిగా ఉంది. ప్రజలు తహతహలాడుచున్నారు.

కీ॥ శే॥ కోట సీతాదేవిగారు

కోట వేంకటరంగంగారి భార్య సీతాదేవిగారు 20 వ ఏట నెల్లూరులో కాలం చేశారు. 14 వ ఆర్యవైశ్య మహిళాసభకు ఆహ్వాన సంఘ గౌరవ కార్యదర్శి రాలై యీమె గొప్పగా సేవచేసినది.

కీ॥ శే॥ దేవినేని సూర్యనారాయణచౌదరి

పండమూడి సుబ్రహ్మణ్యంగారు కొత్తపలివంచి ఇలా వ్రాస్తున్నారు: — స్వచ్ఛంద దేశసేవకులైన దేవినేని సూర్యనారాయణచౌదరిగారు జులై 20 న మరణించారు. వీరు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. గ్రామసహకార పరపతి సంఘానికి ప్రెసిడెంటుగా ఉండి వీరు చేసినసేవ నిస్కిల్లి ప్రశంసనీయము. దుస్థితి యందున్న తెలుగు గ్రంథాలయానికి వీరు చాలా ఉపకారం చేశారు. వీరి ఆత్మకు శాంతి కలగాలని కోరుచున్నాము.

కీ॥ శే॥ శరణు పున్నయ్య చౌదరిగారు

కాట్రగడ్డ వెంకట్రామయ్యగారు గోవాడమంచి ఇలా వ్రాస్తున్నారు: శరణు పున్నయ్యచౌదరిగారు జులై 28 న నుండె ఆగి అకాలమృత్యువు వాతపడినారు. వీరు అమృతలూరుమండలం గ్రామాధికారిగా పనిచేసినవారు. అధికారులకు జంకక నిక్కచ్చిగా మాట్లాడేవారు. 1930 సత్యాగ్రహంలో జైలుకు వెళ్లారు. 1922 లో సింటూరుజిల్లా పన్నుల నిరాకరణోద్యమానికి సహాయం చేశారని ఉద్యోగంనుంచి తొలగింపబడినారు. గ్రామంలో పలు సంస్థలు నిర్వహించిన సమర్థులు. 1939 లో కాంగ్రెసు మంత్రులు వీరికి ఉద్యోగం తిరిగి ఇవ్వాలని. వీరు శరణు రామస్వామి చౌదరిగారి సోదరులు. వీరు జులై 28 న మరణించారు. వీరి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాము.

నాగార్జున శిల్ప పీఠం

నాగార్జున విజ్ఞానసమితి కార్యదర్శి నుల్లు సుబ్బయ్యగారు మాచర్ల నుంచి ఇలా వ్రాస్తున్నారు: — నాగార్జున విజ్ఞాన సమితి యూనివర్సిటీ నాచర్లలో శిల్ప పీఠమును స్థాపించే విషయం ఆంధ్ర మహాజనులకు తెలిసినదే. ప్రధాన శిల్పాచార్యులుగా శ్రీ ప్రమాద కుమార ఘోషాల్ గారు ఆగస్టు 15 న వస్తున్నారు. శిల్పపీఠంలో విద్య నభ్యసించే విద్యార్థులు తమ దరఖాస్తులను ఈ లోపుగానే కార్యదర్శికి పంపాలి. ఇక్కడ 4 సంవత్సరాలు క్రమశిక్షణ ఇవ్వబడును. విద్య, వసతిసౌకర్యం ఉచితం. శిల్పం, చిత్రలేఖనంలో అభిలాష గల విద్యార్థులు అన్ని గ్రామాలలోనుంచి రాగలరని ఆశిస్తున్నాము.

కొమరవోలు పాఠశాల

గిద్దలూరు, జులై 28: కొమరవోలు ప్రాథమికోన్నత పాఠశాలా ప్రారంభోత్సవము అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యులు పసలేటి రంగారెడ్డిగారి అధ్యక్షతన నిన్న సాయంత్రము జరిగినది.

లోకములో భారతదేశం ఎంత విద్యాహీనముగా ఉన్నదో వివరిస్తూ స్వతంత్ర భారత ప్రజారాజ్యం ఏర్పడితేగాని యీ దుస్థితి తొలగదని పసలేటి రంగారెడ్డిగారు ఉపన్యసిస్తూ చెప్పారు. అయితే ప్రజల సహకారంతో విద్యాసంస్థల నేర్పరచి విద్యాభివృద్ధి చేయవలెను. ఉపాధ్యాయులు, యువకులు ఇందుకై పూనుకోవలెనని చెబుతూ యీ పాఠశాల స్థాపనకు కారణభూతులైన యం. సంజీవరెడ్డి, సుబ్బారెడ్డిగార్లను అభినందించిరి.

అనంతరము సబ్ రిజిస్ట్రార్ ఇన్‌స్పెక్టరు బి. వి. సుబ్బయ్యగారు, జిల్లాబోర్డు సభ్యుడు వి. గోపాలకృష్ణారెడ్డిగారు, రిటైర్డు ఇన్‌స్పెక్టరు, ప్రధానోపాధ్యాయుడు యు. పి. వేంకటరెడ్డిగారును ఉపన్యాసాలు చేశారు. అల్పవిందుతో సభ ముగిసినది.

పాండురోగం, ప్రమేహాలను గూర్చి వ్యాసాలు

పండిత్ పి. ఎస్. రామశర్మ (ద్రావిడ ఆయుర్వేదమండల కార్యదర్శి) తిరుచునాపల్లిజిల్లా కరూరునుంచి ఇలా వ్రాస్తున్నారు:- ఈ నవంబరులో జరుగనున్న 13 వ ద్రావిడ ఆయుర్వేద సమ్మేళనమునందు (1) 'పాండురోగాన్ని గూర్చి సంస్కృతములోనూ, (2) 'ప్రమేహాన్ని' గూర్చి అవధములోనూ ఉత్తమవ్యాసం పంపినవారికి బంగారుపతకం పండితప్పు ఇవ్వబడును. ఆయుర్వేద వైద్యులూ అధ్యాపకులూ పాల్గొనవచ్చును. విద్యార్థులు పాల్గొనరాదు. వ్యాసం 15-20 పేజీలలోగా, 1½ గంటలో చదవడానికి వీలుగా ఉండాలి. వివరాలకు మండలకార్యదర్శికి వ్రాసి తెలుసుకోవచ్చును.

మదరాసు రేడియో

ఆగస్టు 4 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 7-15 ఏలూరు రాయప్ప (క్లారియనెట్) మ॥ 2-10: సా॥ 5-30 జి. వి. కృష్ణమూర్తి. మ॥ 2-30 ఆర్. నారద. మ॥ 3 0 టాకీల రికార్డులు. రా॥ 8.0 డి. కే. పట్టమ్మాళ్. రా॥ 10.0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 గీతావళి. సా॥7.15 గ్రామీయులై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 పి. యస్. చంద్రపాణి (ఫిడేలు) 6-0 యం. ఆర్. వాసవాంబాళ్. రా॥ 8-0 మదరాసులో వలె. రా॥ 9-40 టి. యస్. భగవతి. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 2:

వేరుసెనగ; (531 పౌ॥ దా॥ 1-కి ఎక్సుకోస్తా గిద్దంగులు) క్రొత్తరకం పెషిన్‌వప్పు డిలీ ఆఫీసువెల 77-0-0. 78-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీసు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో నహా) రు. 164-0-0 సెనాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 20-12-9 కొబ్బరి కాయలు (పిలోసురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొబ్బరిచెరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పవ్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0 దక్కెర: కాస్సు రు 52-6-1 53-0-4

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (బిల్లరదర) 53-12-0 పెట్లా బంగారు తులం 78-8-0. వీరవెండి తులము 100-కి (రెడి) 137-2-0 తులం వెండి 1-కి 1-6-6.

లండన్ వెండి మార్కెటు

లండన్, ఆగస్టు 1:

వెండి వ్యాపారం మందంగా నుండూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి దర నేటి దర

హాజరు	25⅛	25⅛
వాయిదా	25⅛	25⅛

బంగారు

నున్నితమైన బంగారుకడ్డీలు లాస్సు 1-కి

హాజరు	పౌ. 8-12-3	పౌ 8-12-3.

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, ఆగస్టు 1:

వేరుసెనగలు కొలొమాండల్ పప్పు – ఇండియా. తూర్పుకోస్తా పరుపు దన్ను 1 కి నామకరణం

నిన్నటిదర	నేటి దర
పౌ. 36-0-0	పౌ. 36-0-0

తిరో పశ్చిమకోస్తా పరుపు దన్ను 1 కి నామకరణం

పౌ. 36-0-0	పౌ 36-0-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 1

న్యూయార్కు దూది: అక్టోబరు 22 87 22.87 డిసెంబరు 22.90 / 22.90 జనవరి 22 87 / 22 87 మార్చి 22 90 / 22.90 మే 22 82/ 22 90 జులై 22.63/22.64 అక్టోబరు 21.96/ 21 96 డిసెంబరు 21.95 / 21.98.

జనవరి	—
మిడ్లింగ్ హాజరు	23.31
అక్టోబరు (గరిష్టదర)	22 90
(కనిష్టదర)	22 78

అక్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెల	22 82
నిన్న ..	22 88
నేటి ముగింపు వెల	22.87
నిన్న ..	22 86

త్వరలో మళ్లీ లభిస్తుంది!

వేలకొలది ప్రజలకు ప్రస్తుతం ప్రతిదినం ఆరోగ్యవంతమైన ఆండ్రూస్ లభించడంలేదు. త్వరలోనే సరకు దారాళంగా సరవరాకాగలదని ఆశిస్తున్నాము.

మీ దుకాణదారుతో చెప్పివుంచితే, ఆండ్రూస్ లివర్‌సాల్ట్ సంకు చేరిన వెంటనే మీకు తెలియజేస్తాడు. ఆండ్రూస్ చిరప్రసిద్ధమైనది, పరిశుభ్రమయినది. ఆరోగ్యసూత్రాలను అనుసరించి శాస్త్రీయమైన పద్ధతులలో తయారైనది.

అప్పుడు మీరు శరీరాంతఃపరిశుభ్రతకు అతి ముఖ్యమైన ఆండ్రూస్‌ను ఒక గ్లాసుడు ప్రతిదినం సేవించి ఆరోగ్యసుఖం అనుభవించవచ్చును.



ఆదర్శ ప్రాయమైన విరేచన సాధన

అంతఃపరిశుభ్రతకు

ANDREWS

ఆండ్రూస్

మీరు ప్రతి ఉదయం వాడవలసినది

అంతఃపరిశుభ్రతయే ఆరోగ్యానికి ప్రథమసూత్రం

24

సుస్సీస్ చారు పొడి, సాంబార్ పొడి, అన్నంలోనిపొడి

మీరు నిత్యసుఖ వాడుచున్నారా? లేదో వెంటనే వాడండి. మీ భోజనము ఆరోగ్యసుఖగాను రుచిగాను, సులభముగాను యుండును.

సుస్సీస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
గాంధినగరం, బెజవాడ.

SUNSHINE

సన్‌షైన్ గ్లాక్సో

బిడ్డలను బలిష్టముగ పెంచును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు: హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్ బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు

NEW LIFE TO CHILDREN.



J. W. DEPOT'S
GRIPE TONIC.

A REAL BOON TO INFANTS.
For the Disorders of Children.

All sorts of: Stomach disorders, Indigestion, Vomiting, Whooping Cough, Constipation, Dysentry &c., and also general diseases arising at the time of Cutting their teeth. will be cured by using our Tonic constantly.

Dose: New Born Infants Half a Tea-spoonful, 1 to 6 months 1 Tea-spoonful, 6 months above 2 Tea-spoonfuls. Shake the bottle well before use.

జె. డబ్ల్యు. డి పోవారి

గ్రైప్ టానిక్

పిల్లల వ్యాధులన్నిటిని నివారించి నిజబల మొసగును.

ఏజెంటు:—వి. యస్. నారాయణ సన్సు, హైదరాబాదు, కరాచి.

సౌత్ ఏజెంటు:— కేశవరాం అండ్ కో, బాక్సు 396, పట్టణము, మద్రాసు.

స్థాపితము 1905



ఎమ్. హబీబ్ అలీ రాసన్ టీ ఫ్యాక్టరీ మద్రాసు

సులువోట్ల తిరునారాయణపురము

యాదగిరి శ్రీలక్ష్మీతిరునారాయణస్వామి కైంకర్య

ట్రస్టు వారి (రిజిస్టర్డు)

మహారాజశ్రీ రావుబహదూర్ వి. రామారావు గారి పూర్వ ఉత్సవములు తా. 4-8-45 శనివారము నుండి 10-8-45 వరకు జరుగునున్న ఉత్సవములందరు మామూలుగా ద్రవ్యసహాయము చేసి, పుణ్యపుణ్యమునుగా కొడపాకింద స్వాధీనమొనర్చుగలరు.

వారి స్వామి అయ్యంగార్,
(కార్యదర్శి, ట్రస్టీలు) ప్రెసిడెంటు.

రక్తశుద్ధికి : చర్మదోషములకు

సుగంధాదిలేహ్యం

అయోడైడ్‌తో చేరినది

గజకేసరి, సుగంధపాలు, దద్దులు, దురద, పిడుకులు మొదలగు సమస్త రక్తదోషములకు, చర్మవ్యాధులకు బాగుగా పనిచేయునది. రక్తమును, చర్మమును శుభ్రపరచును. అత్యధికము శ్రేష్ఠము. పుష్టిప్రదము, ఆకలిని పుట్టించును. (40 రోజులకు) 20 తులము దీని వెల రూ. 2/8, పోస్టు ఖర్చు 12 అ.

చరకాశ్రమము

92, పట్నంబజారు :: గుంటూరు.

బ్రాంచీలు :- (1) బెజవాడ. రాజమండ్రి. (2) సర్దాపురం. (3) వరంగల్. (4) ఒంగోలు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

బెల్లము సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు 1945 ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలలో మూడుమాసములు బెల్లము సప్లయి చేయుటకు దిగువ సంతకము చేసినవారిచేత, సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

మొత్తము కావలసినది 12,000 యింపీరియల్ మణుగులు. ఈ మొత్తము నెలకు 4,000 యింపీరియల్ మణుగుల చొప్పున, అనగా 2,000 మణుగులు చిత్తూరు జిల్లానుండి, 2,000 మణుగులు నాగ్పూర్ జిల్లానుండి సప్లయి కావలెను.

బెల్లము చెమ్మగా వుండగూడదు. శుభ్రముగా వుండవలెను. నుండ్రని ముద్దలుగా గాని, చతురస్రపు ముద్దలుగా గాని వుండి తూకములో 2 పౌండులకు మించకుండా వుండవలెను. సర్దుమూడు నెలలకు ఒకే మాదిరిగా వుండి, ఒక పౌండు, లేక, 3½ పౌండుల ఒక్కొక్కయూనిటుకు, రాయపురం, లైన్ స్టాపు డిపోకు ఉచితముగా డెలివరీ యిచ్చునట్లు, అమ్మకము ఫన్న, గోదాముల ఖరీదు చేర్చి తెలుపవలెను.

సప్లయి చేయదలచిన బెల్లము మచ్చు 6 పౌండులకు తక్కువ కాకుండ, టెండరు ముగింపు తేదీలోగా దిగువ సంతకము చేసిన వారికి చేరులాగున పంపవలెను. టెండర్లు 10-8-45 తేది సాయంత్రము 3 గంటలకు ముగింపబడును.

బహుమాన్ క్రింద రు 250/- లు మద్రాసు పార్కు టౌన్ ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పే మాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద చెల్లించి వారి ఆఫీసు రశీదును ప్రతి టెండరుతో జతపరచి పంపవలెను. ఈ మొత్తము వాపసు చేయదగియుండును.

గెలుపొందిన టెండరువారు కంట్రాక్టు సక్రమముగా నిర్వహించుటకుగాను లోగడ చెల్లించిన బయాన మొత్తమునకు తోడు రు 1,000/- ల నగదు సెక్యూరిటీ చెల్లించవలెను. దీనిపై వడ్డీలేదు.

చెక్కులుగాని డిమాండు డ్రాఫ్టులుగాని అంగీకరింపబడవు.

దీనికి వేరే టెండరు ఫారము నిర్ణయింపబడలేదు. టెండరుదార్లు తమ టెండర్లన మామూలు జాబులలో పంపుకొనవచ్చును.

తక్కువ టెండరుగాని మరియే టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత ఈ కంపెనీవారికి లేదు. మరియు అవసరమైనచో కంట్రాక్టు కొంత భాగమునకే యిచ్చుటకు వారు హక్కుకలిగియున్నారు.

Park Town Madras. 31—7—45. } Dy. General Manager (War Planning.)

అందరికీ ఉచితము

మా ఐ.ఎన్ న్యూ గోల్డు వ్యాప్తిపరచుటకుగాను, ప్రస్తుతము 4 జతలు ఫ్యాన్సీ గాజులు, బొంబాయి ఫ్యాషన్ ఒకవుంగరం, లాకెట్టుతో ఒక గొలుసు, ఒక జత రెవుల పోగులు కలిగిన ఒక పెట్టె, అన్ని మంచి డిజైనులు కలవి ఈ కన్సెషన్ తీసివేయకముందే వ్రాసికొనువారికి యిచ్చుటకు నిశ్చయించుకున్నాము. ఈ బంగారం, గీట రాతిమీద అసలు బంగారుకు సమానంగా నీయబడును. అసలు బంగారుతో దీన్ని కలుపవచ్చును. సచిత్రమైన క్యాటలాగు, వివరములు వుచితము. ఆర్డరింగము పెంచకుండా యిప్పుడే వ్రాసికొనవచ్చు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయవలెను. 1 (2-150)

L. C COMPANY.
P. B. 165, (A. P. M) Lahore.

కాంగ్రెస్ ప్రదర్శన సమాప్తి

బెజవాడ, ఆగస్టు, 1: కాంగ్రెస్ ఖాదీ గ్రామపరిశ్రమల ప్రదర్శనం నిన్నరాత్రి ఎంతో ఉత్సాహ పరిశులలో అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన పూర్తయినది. ఆవరణప్రదేశ మిచ్చి స్వంతఖర్చుపైన అన్నిపాకలు, శాలలు వేయించియిచ్చిన జనాబ్ నూరుద్దీన్ సాహెబుగారికి హిందూముస్లిం ఐక్యతకు ప్రతిబింబంగా గాంధీ మహాత్ముడు, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌గార్ల బొమ్మలు చెక్కిన పటకము ఆనంతరుక్కిణమ్మగారు మిటీతగ్రపున బహూకరించారు. ప్రదర్శకులకు ప్రధాన కార్యదర్శులకు ప్రశంసాపత్రము లిచ్చారు. సాయంత్రం గాంధీ ఆజాద్ మున్నగు నాయకుల బొమ్మలతో పెద్ద ఊరేగింపు చేశారు.

27 శ్రీకాశీనాథుని పూర్ణమల్లి కొట్టయ్యగారి అధ్యక్షతన సభజరిగింది. అయ్యదేవర కాళేశ్వరరావుపంతులు, వెంటూరి సత్యనారాయణగార్లు ప్రసంగించారు, వారి పక్షి పిచ్చివారి పార్టివారి సన్మాయి కచేరీ జరిగినది. మేవాన్ పతన్, దేవభాన్ నాటకాలలోని కొన్ని సీనులను హిందీప్రచారసభవారు ప్రదర్శించిరి.

28 న ఆయుర్వేదం, గ్రామపరిశుభ్రతలను గురించి సభజరిగినది. డా॥ ఆంటా లక్ష్మీపతి గారు అధ్యక్షతను వహించారు. ప్రతివాది భయంకర కృష్ణమాచార్యులు, నోరి రామశాస్త్రి, గోసెల్ల సంకటేశ్వర్లు డా॥ కతపధిగార్లు ఉపన్యసించిరి.

పత్రికల ప్రదర్శనం

29 న అఖిలభారత పత్రికాప్రదర్శనం జరిగింది. మల్లెల శ్రీరామమూర్తిగారు స్వాగతం చెప్పిరి. పోతినగణపతిరావుగారు అధ్యక్షత వహించిరి. అయ్యదేవ కాళేశ్వరరావుగారు ప్రదర్శనాన్ని ప్రారంభించిరి. మోతే నారాయణరావుగారి అధ్యక్షతన సభజరిగింది. ముదిగంటి జగన్నాథశాస్త్రి, వడ్లపట్ల గంగరాజు, ఈమ్మనగంటి రత్నమాంబ, మహమ్మదు ఇస్మాయిల్ సాహెబ్, బి. ఎల్. శాస్త్రి, ఇరుకువాడ వేంకటనరసింహంగార్లు మాట్లాడారు. బాపట్ల దశంవారు బుర్రకథలు చెప్పారు. అఖిలభారత పత్రికల ప్రదర్శనం రెండోది. ఖాదీప్రదర్శనావరణంలో అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రారంభిస్తూ దేశం స్వరాజ్యోన్ముఖం అయినకొద్దీ పత్రికలు వర్ధిల్లునన్నారు. ప్రభుత్వశాసనంవల్ల వాని వికాసం ఇలకరుచుకు పోయిందన్నారు.

సంస్కృతాభిమానము

కడప, జులై 27 : పి. శేషయ్యశ్రేష్ఠి గారి అధ్యక్షతను నిన్న మ్యూనిసిపల్ కౌన్సిల్ సమావేశమైనపుడు కీ॥ శే॥ సయ్యద్ అహమద్ సాహెబుగారి మృతికి సానుభూతి తెలుపుచూ తీర్మానించారు. కొంతసేపు సభ చాలించి తిరిగి సమావేశమైనపుడు సర్కారీబాలికల ఉన్నత పాఠశాలలో రెండో భాషగా 1946-47 సాలుకు సంస్కృతం ఏర్పాటు చేయించమని విద్యాధికారిని కోరినారు.

కడప మహమ్మదీయోన్నత పాఠశాల ఉపాధ్యాయులసభలో కీ॥ శే॥ సయ్యద్ అహమ్మద్ సాహెబ్‌గారి మృతికి సానుభూతి తెలిపారు.

శైవ వాఙ్మయము

కౌన్పూర్ (యు. పి.) లోని ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఎసోసియేషన్స్-చైర్మెన్ అండ్ హోం ఎడ్యుకేషన్ సెక్షన్ కార్యదర్శి యిలా తెలుపుచున్నాడు—"భారతీయ శైవ వాఙ్మయమును సవిమర్శముగా ఆనందమంగికముగా పఠించి ఇకముందు అభివృద్ధికి సూచనలు చేయవలెను" అనే విషయమై యీభాషలలో ఉత్తమవ్యాసం వ్రాసే వారికి నగదు రు 100 లు బహుమతి ఇవ్వబడును. వ్యాసకర్తలు ఆంగ్ల భాషలోని శైవ వాఙ్మయముతో భారతీయభాషలోని శైవ వాఙ్మయమును పోల్చి సమీక్షనను, శౌర్యము, కౌమారము అనే మూడుదశల దృష్ట్యా విచారించవలెను. సెప్టెంబరు 30 లోగా యీ వ్యాసాలు యీ సెక్షన్‌కు చేరవలెను. ఇంగ్లీషులోకి తర్జుమా చేసిన ప్రతి ఒకటి పంపవలెను. ఈ వ్యాసములైన సర్వాధికారమూ యీ సెక్షనకు దక్కును. వ్యాసములు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, బెంగాలీ, గుజరాతీ, తమిళ, మహారాష్ట్ర, తెలుగు, కన్నడ, మళయాళీ భాషలలో వ్రాయవచ్చును."

లోకమాన్య తిలకు వర్ధంతి

తిలకువంటి నాయకుడు కావలెను

కలకత్తా, ఆగస్టు 1: కలకత్తా హిందీ మహాసభవారు తిలకవర్ధంతిసభ చేసినారు. అధ్యక్షత వహించిన యస్. సి. గుప్తు తిలకు గొప్పతనాన్ని గురించి చెప్పి ఆయన జీవించిఉన్నట్లయితే కమ్యూనల్ అవార్డు గానీ హిందూ ముసల్మానులకు సరిసమాన ప్రాతినిధ్యముకానీ ఉండేదికాదు అని చెప్పినాడు.

పూనా, ఆగస్టు 1: పూనాలో వివిధ జాతీయ సంఘాలవారున్నూ పాఠశాలవారున్నూ కాలేజీలవారున్నూ తిలకు వర్ధంతిని అత్యుత్సాహముతో చేసినారు. అనేకచోట్ల సభలు జరిగినవి. ఆయన గొప్పతనాన్ని గురించి ఆయన దేశస్వాతంత్ర్యము కోసము చేసిన సేవను గురించి అనేకమంది ఉపన్యాసకులు ప్రశంసించినారు.

రాష్ట్రీయ సేవాదళమువారి సభలో బొంబాయి మాజీ ప్రధానమంత్రి బి. ఖేరు ఈ విధముగా చెప్పినాడు.

"తిలకు మరణించినాడు. ఆయనలేడు. ఆయన తలపెట్టిన దేశస్వాతంత్ర్యోద్యమము ఈనాడు అనంతముగా వ్యాపించింది. దీనికంతా ఆయన ఆత్మబలమే కారణము. ఆయన తలపెట్టిన స్వాతంత్ర్య పోరాటములో వేలకొద్దీ యువకులూ యువతులూ పాల్గొని దేశస్వాతంత్ర్యము కోసము తమ సర్వస్వాన్ని సమర్పించడానికి సిద్ధము అయినారని తెలిస్తే ఆయన ఎంత సంతోషించి ఉండేవాడో. ఆయన అనుకొన్న స్వాతంత్ర్య లక్ష్యాన్ని ఈ నాడు సమీపిస్తున్నాము. 1942 వ సంవత్సరపు ఉద్యమము విఫలముఅయిపోలేదు. దేశము గమ్యానికి సాగిపోతూఉంది. తిలకు జన్మతః యోగ్యుడు! మహానాయకుడు, అందరూ ఆయన అడుగుజాడలలో నడువవలెను. స్వాతంత్ర్యము లభించేవరకున్నూ పోరాడవలసిందే."

బొంబాయి, ఆగస్టు 1: "ఈ నాడు లోకమాన్య తిలకువంటి మహానాయకులు కావలసి ఉన్నారు" అని ఆచార్య కె. బి. కృపలాని తిలకువర్ధంతి సందర్భములో తిలకు శిలా విగ్రహానికి పూలమాలవేస్తూ చెప్పినాడు.

బొన్నాహాలులో జరిగిన తిలకువర్ధంతి సభలో అనేకమంది గంభీరోపన్యాసములు చేసినారు.

బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు నగిందాస్ టి. మాస్టరు సభకు అధ్యక్షత వహించినాడు. ఆయన లోకమాన్య తిలకునుగురించి మాట్లాడుతూ "స్వరాజ్యము నా జన్మహక్కు" అని మొట్టమొదట ఉద్ఘాటించిన జాతీయనాయకుడు తిలకుఅని చెప్పినాడు. "1905 వ సంవత్సరము సూరతు కాంగ్రెసును వదిలిపెట్టి తిలకు. అప్పటినుంచి ఆయన చనిపోయేవరకూ కాంగ్రెసు ఆయన అధ్వర్యముతో సాగింది. స్వరాజ్యము మనమే సంపాదించవలెను. కాని బ్రిటిషువారుదయతలచి ఇచ్చేది కాదనిన్నీ స్వాతంత్ర్యము అనేది ఒకరు ఇచ్చే బహుమానము కాదు అనిన్నీ ఆయన చెప్పినాడు. తిలకు తదనంతరము గాంధీమహాత్ముడు కాంగ్రెసు నాయకుడు అయినాడు."

యస్. కే. పాటిల్ మొదలయిన నాయకులు తిలకునుగురించి ప్రసంగించినారు.

తిలకువంటి దేశభక్తులు యిప్పుడు అవసరము

ఆచార్య కృపాలనీ ప్రశంస

బొంబాయి, ఆగస్టు 1 : తిలక్ జయంతి సందర్భమున జాతీయపతాక ప్రతిష్ఠాపనోత్సవమును తిలకు శిలా విగ్రహమును పుష్పమాలాలంకృతము గావించు విధిని నిర్వర్తించుచు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఆచార్య కృపాలనీగారు లోకమాన్య బాలగంగాధర తిలకువంటి దేశభక్తులు ఈ సమయమున అవసరమని వాక్రుచ్చిరి.

బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ నాగిన్‌దాస్ మాస్టరుగారు అధ్యక్షత వహించిరి.

ఆచార్యుడు కాంగ్రెస్ ప్రాంగణమునాటి చరిత్రను వివరించుచు ఆ కాలమున పాశ్చాత్య వ్యామోహము నెక్కువగా నుండెనని, కాంగ్రెసుగూడ పాశ్చాత్య భావముల ననుసరించి స్థాపింపబడెనని, ప్రార్థనలు, దరఖాస్తులు, ఆడమ్మగులు సర్వసామాన్యమైనవిగా నుండెనని. "జాతీయసమస్యా పరిష్కారమునకై యాచించు శకమును అంతము చేసినవాడును, స్వేచ్ఛాయుతమగు జాతీయ తత్వసందేశమును దేశీయులకు కొసంగినవాడును లోకమాన్య తిలకు. గొప్ప విజ్ఞానము నాగరికత మనకు కలదనియు, అమూల్యమైన ఈభవనము రక్షణీయమనియు ప్రపంచమునకు తెలియజెప్పినవాడు తిలక్. ఇట్టి ఆత్మవిశ్వాసము స్వయం సహాయభావము కలవాడనుటచేత, జాతీయహక్కులకై యాచించుటయందు ఆయనకు నమ్మకము లేకుండెను. గమ్యస్థానము చేరుటకు పోరాటము సాగించుటయందు ఆయనకు విశ్వాసము వుండెనని ఆచార్యులు చెప్పిరి.

బంధితనాజీనాయకుల చిత్తసంక్షోభము

లండను, జూలై 31: నాజీ నాయకులు (1) జూలియస్ స్ట్రైచరు (2) హాన్స్ ఫ్రాంకు (3) హెర్మన్ గోరింగ (4) రిబ్బెంట్రాపు మున్నగు నాజీ ప్రముఖులు నిర్బంధితులై యున్నారు. యుద్ధాపరాధులుగా వీరికి నేరవిచారణ జరుగవలసి యున్నది. కాని, యీ జర్మను యోధులు యీ నిర్బంధవాసమును భరించలేక చాలా చిత్తసంక్షోభమును పొందుచున్నారు.

మాండోర్ఫు అనే చోట, నాజీ నాయకులు చాలామంది నిర్బంధితులై యున్నారు. వారిలోవారికి పరస్పర విశ్వాసమే లేదు. ఏ స్వల్పవిషయంలోనో వీరావేశంపుట్టి జగవులాడుకూడా ఉంటారు అని సార్జంటు రాబర్టు చాకుగారు అన్నారు. రాబర్టు చాకుగారు గోరింగనుగూర్చి యిలా అన్నారు :

గోరింగ చాలా భయకంపితుడై యున్నాడు. అందువల్ల ఆయనను జాగ్రత్తగా చూస్తూఉండవలసిందని కెప్టెన్ లింగ్ సేనానికి ఒప్పగించవలసివచ్చినది. "మీరు నన్ను రేపు చంపివేస్తారు, మీరు నన్ను రేపు చంపివేస్తారు" అని గోరింగ తరుచుగా ఆలాపన చేస్తున్నాడు.

రాబర్టు హాన్స్ ఫ్రాంకు అనే నాజీ ప్రముఖుడు పోలెండులో నాజీ నాయకుడుగా పనిచేశాడు. అతడు మధ్యమధ్య "నేను యుద్ధపరాధిని-నేను యుద్ధాపరాధిని" అని తనలో తానే గొణుగుతూ ఉంటాడు.

యూరులను క్రూరంగా హింసించిన నాజీ ప్రముఖుడు జూలియస్ స్ట్రైచరు సార్జంటు చాకుగారితో యిలా అన్నాడు.

యూరులు కూడా మిగిలిన జాతులవారివలెనే సుఖంగా జీవించుటకు యోగ్యత కలవారే అని నాకిప్పుడు నమ్మక మేర్పడుచున్నది.

ఈ నాజీలు ఉన్న నిర్బంధ ప్రవాసము వద్ద ఆఫీసరుగా రాబర్టు చాకు నియమింపబడి యున్నాడు. ఆ నాజీ నిర్బంధితుల ప్రవాసముల నన్నింటిని యితడు లిఖితంగా రికార్డులలో నమోదుచేస్తున్నాడు.

రిబ్బెంట్రాపు చాలా ధైర్యంగానే అజంతలహృదయంతో పైకి కన్పిస్తున్నాడు. "మీరుకూడా యుద్ధాపరాధులు జాబితాలో చేర్చబడినారు మీపు కూడా నేర విచారణ జరుగును." అని రిబ్బెంట్రాపుతో చెప్పగా, "నేను యుద్ధాపరాధినా!" అని ఆశ్చర్యంగా కేకవేసి అన్నాడు.

డోనిట్జ్ మాత్రము నిర్లక్ష్యంగా వేళాకోళపు ధోరణిలోనే ఉన్నాడు. తన నిర్బంధ ప్రవాసమునకు చుట్టు కొందరు పనివాండ్లు ముండ్లతీగలను మరొక వరుస బిగిస్తూఉంటే డోనిట్జ్ చూచి "ఇప్పుడున్న ముండ్లతీగల ప్రాకారాలు చాలవనుకుంటాను. కొన్ని సింహాలను పెద్దపులులను కూడా తీసికొనివచ్చి మరొక ప్రాకారం ఏర్పరచండి" అన్నాడు.

స్వచ్ఛమయిన కాంగ్రెసు వాదులు నిర్బంధంలో లేరట

రాంచీ, జులై 31 : బీహారుప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు : 1942 సం॥ ఆగస్టు అల్లరులకు పూర్వము, అనంతరము నిర్బంధములోవుండిన సెక్యూరిటీ ఖైదీలసంఖ్య 511. కమిషనర్ల బోర్డులు పునర్విచారణ జరుపుపద్ధతి ఒకసంవత్సరముక్రింద అమలులోనికి వచ్చినతరువాతి క్రమేపి ఖయిదీలను విడుదలచేయుపద్ధతి అవలంబింపబడెను. ఇప్పుడు నిర్బంధంలోవున్న సెక్యూరిటీ ఖైదీలసంఖ్య 238. అనగా సగము కంటె తక్కువమంది విడుదల గావింపబడిరి. ఇప్పుడు డిటెన్షనులో నున్నవారిలో 172 మంది రాజకీయ ఖైదీలు 69 మంది 'సి' తరగతి ఖైదీలు అనగా గూండాలు, బందిపోటు దొంగలు, ఇంకను డిటెన్షలో నున్నవారిలో ముగ్గురికి శత్రువుల సంపర్కము వున్నట్లు విశ్వసింపబడుచున్నది. తక్కిన 169 మంది విగ్రహం సహ చర్యలను, దౌర్జన్య విప్లవ చర్యలను, దహనచర్యను సూచించినవి లేదా స్వయంగా వానిలో పాల్గొనిరని ప్రభుత్వమువారు తలచుటకు తగిన కారణములు కలవు. ఇప్పుడు డిటెన్షనులోనున్నవారిలో స్వచ్ఛమైన కాంగ్రెసీ వాది యెవ్వడు లేడు గత మే 1 తేదీ నుండి యిప్పటివరకు విడుదలైన వారి సంఖ్య 98. అ. ప్రె.

సూరతులో కాంగ్రెసు పగకు కాంగ్రెసువారు రవలంబించుచుండిన కార్యనిర్ధానమును మార్చినవాడు తిలక్ మహాశయుడనిన్నీ, అటుతరువాత, యిప్పుడుగూడ మితవాద మనస్తత్వము పుండెనని, ఉద్యోగులకై ప్రాకులాడు ఈ మనస్తత్వము పైపునకు మనము ఆకర్షింపబడరాదని ఆచార్యులు చెప్పెను గాంధిమహాత్ముని కార్యక్రమ విషయమై ప్రస్తావించిరి. తిలకు తరువాత మహాత్ముడు తిలకుస్థానము నాక్రమించెను. మహాత్ముడు నూతన నిర్మాణ కార్యక్రమమును ప్రజలకు ప్రసాదించెను. తిలక్ గారి ఆశయమును మీ యెదుటనుంచుకొని దానికర్థ ఉత్సాహము పొంగి మహాత్ముని కార్యక్రమమును కొనసాగింపవలయునని అని ఉద్బోధించిరి.

మధ్యతరగతి సంసారాలు

ఇండియాప్రభుత్వ పరిశీలన

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, జూలై 31: నెలకు రూ. 30 మొదలుకొని నెలకు రూ. 150 ల వరకు సంపాదించేవారు మధ్యతరగతులలో చూడదగినశ్రేణివారనియు, రూ. 150 లు మొదలు నెలకు రూ. 500 వరకు సంపాదించే ఉద్యోగస్థులందరూ మధ్యతరగతులలోని ఎనువ శ్రేణిలోని వారనియు ఇండియాగవర్నమెంటువారు నిర్ణయించారు. ఈ మధ్యతరగతులవారు తమ సంసారములకు ఏయే ఖర్చులు ఎంతెంత చేస్తున్నారో వారి ఆయ వ్యయములు ఏరీతిగా ఉన్నవో వారికి జీవిత సౌకర్యములు ఏమేమి కలవో యీ వివరములన్నింటిని పరిశీలించుటకు నిశ్చయించారు. ఢిల్లీలోని ఉద్యోగస్థులు వేలకొలదిగ ఉన్నారు వారందరిని కలిసికొని వారి సంసారవ్యయప్రమాణములను తెలిసికొనుట కష్టము — అందువల్ల నమోనాకు కొందరి సంసారపు ఖర్చువివరములను పరిశీలించుటకు నిశ్చయించినారు.

బొగ్గుగనుల కార్మిక సౌకర్యాలు

బొగ్గుగనులలో పనిచేసే కార్మికులకు వసతిగృహములను నిర్మించేవిషయమై బొగ్గుగనుల కార్మిక క్షేమ సలహాసంఘ కమిటీ మీటింగు హన్వాదులో ఆగస్టునెల 8 తేదిని సమావేశమగును. కార్మిక సభకార్యదర్శి హెచ్. సి. ప్రయరుగారు అధ్యక్షత వహిస్తారు. రెండుగదులు ఒక్కొక్క కార్మికుని కుటుంబమునకు ఉండాలి. ఇవి గాక వంటగది, స్నానాలగది ఉండాలి. రెండువసారాలు ఉండాలి. చుట్టూ ఆవరణ ఉండాలి. స్నానాలగదిలో పైనుంచి జల్లుగాకురిసే జలయంత్రం ఉండాలి. ఈ కార్మిక నివాసములకద్ద ఆస్పత్రులు ఉండాలి. లౌనుప్లానింగు తెలిసిన ప్రవీణుని సలహాకూడా తీసికోబడును.

సుప్రసిద్ధ పిఠాపుర వైద్యము

అద్భుత వీర్య వృద్ధికి

శ్రీ కృష్ణాకంద ఛాయవృద్ధి లేహ్యము

అంగారదుగ్ధ లేపనమున్నది 20 ఔ॥ డబ్బీ 8-8-0

సర్వవిధ సంజీవకరి దివ్యచూర్ణము

నెల 1-3 3 మందుల బిళ్లలు రు 10-8-0

గనేరియార్కం 4 చెమ్చాలు రు 5-0-0

పోస్టు బట్టలు ప్రత్యేకము.

డా॥ రాపర్తి గంగారాయుడు అండ్ సన్సు

బ్రాంచీలు - తెనాలి గుంటూరు.

ఉన్‌లప్

ప్రపంచమంతటా ప్రయోగించబడుతూ



టైరులు ఉపయోగించువానికి ఇంకా ఉత్తమమగు టైరును సప్లయి చేయు నిమిత్తం డన్‌లప్ కంపెనీవారు ఉత్తమ నిర్మాణ పద్ధతులనేమి, వస్తువులనేమి అన్వేషిస్తున్నారు. అందుచేతనే ప్రపంచమంతటా దీనినే అడుగుతున్నారు. యుద్ధకార్యాల నిమిత్తం డన్‌లప్‌ను తయారుచేయుటలో సాంకేతికముగా జరిగిన అభివృద్ధులు, కొత్త సంగతులు, శాంతి సమయములో టైరులను ఉపయోగించువారికి, అడ్డుదారికి లాభించగలవు.

డన్‌లప్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

DK-261-TO



"నా బిడ్డల వివాహ ఖర్చులను నేను భరించగలనా?" ఈ ప్రశ్నకు సమాధానము మీరు ప్రస్తుతము ఏమి చేయుదురో దానిమీద ఆధారపడియుండును

కొద్ది మొత్తములను దాచుకొనువలె గేవారు రూ. 5లకు ఒక సర్టిఫికెట్టు నుకొనవచ్చును లేదా కొద్దికాలపు అ. 4 అ. 8. రూ. 1 వంతున నేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికెట్లును, స్టాంపులును గవర్నమెంటువారిచేనియమింపబడిన అధికారముపొందిన ఏ ఏజెంటుదగ్గరైన లేక నేవింగ్సు బ్యూరోలలోను పోస్టాఫీసులలోనుదొరకును

వివాహములు చేయుటవలన డబ్బు ఖర్చు అగును అనేక సంవత్సరములకుముందే జాగ్రత్తతో ద్రవ్యమును కూడబెట్టుటయు కూడ బెట్టినధనమును సక్రమముగా వడ్డీకిచేసుకొనుటయు మీ బిడ్డలు ఎదిగివారికి వివాహమైన తర్వాత వారి సాంసారిక జీవనములో చక్కని ప్రారంభమునియ్యగలవు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు

★ ప్రతి రూ. 10లు 12సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.
★ నూటికి 4¼ వంతుల చొప్పున సాధారణ వడ్డీలభించును. దీని మీద ఇన్‌కమ్‌టాక్సు లేదు.
★ మూడు సంవత్సరములైనతర్వాత చేరినమొదటిరోజు డబ్బును తీసుకొనవచ్చును. (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు)

AAA 126

సురజేమల్ వజ్రములు

313, ఎస్‌ప్లనేడ్, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.